# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 163 పేజీలు : 8 వెల : రూ.2/- గురువారం 09 జులై 2026 వైఎస్సార్ కడప

Circulated by Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool




### దక్షణ కొరియాలో కొనసాగుతున్న

## లోకేశ్ పర్యటన

**హ్యోసంగ్ గ్రూప్ ప్రతినిధులతో లోకేశ్ సమావేశం**

**కుప్పంలో ఫుట్‌వేట్ కాంపోనెంట్ తయారీ పరిశ్రమకు ఓకే**

**అమరావతి,మన జనప్రగతి జూలై 08:** దక్షిణ కొరియా బుసాన్‌లో హ్యోసంగ్ గ్రూప్ ప్రతినిధులతో ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఏపీలో హ్యోసంగ్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని ఆహ్వానం పలికారు. కుప్పంలో మిగతా2లో...

# ఎపిలో హాస్టల్,గురుకులాల మెస్ ఛార్జీల పెంపు

## - సంక్షేమ శాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు నిర్ణయం



**అమరావతి,మన జనప్రగతి జూలై 08:** హాస్టళ్లు, గురుకులాల మెస్ ఛార్జీలను పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. సంక్షేమ శాఖల మంత్రులతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సచివాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ఇస్తున్న ఛార్జీలపై 10 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని సీఎం పేర్కొన్నారు. ఎంజేపీ స్కూళ్ల శాశ్వత భవనాలకు రూ.500 కోట్ల మంజూరుకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. హాస్టళ్లు, గురుకులాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. మెస్ ఛార్జీల పెంపునపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మిగతా2లో...



### ఎస్సీలను పావులుగా

## వాడుకుంటున్నారు

**- రాజకీయ నేతల తీరుపై మండిపడ్డ మాధవ్**


**విజయవాడ,మన జనప్రగతి జూలై 08:** రాష్ట్రంలో విచిత్ర పరిస్థితులు నెలకొన్నాయని.. ఎస్సీలను పావులుగా వాడుకుని రాజకీయాలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ వ్యాఖ్యానించారు. బుధవారం విజయవాడలో నిర్వహించిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎవరినైనా ఏది పడితే అది మాట్లాడొచ్చని అనుకుంటున్నారని.. హిందూ దేవతలను తిడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాట్లాడిన తర్వాత అరెస్టు చేస్తే హక్కుల ఉల్లంఘన అంటున్నారన్నారు. మిగతా2లో...

### తప్పుడు కూతలు కూసే వారికి

## ప్రజలే బుద్ధి చెప్పాలి

**- జోసెఫ్ రావణ్ వ్యాఖ్యలపై మండిపడ్డ విజయసాయి**

**అమరావతి,మన జనప్రగతి జూలై 08:** జోసెఫ్ రావణ్ వ్యవహారంపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌కు మద్దతు ఎవరిస్తున్నారని ప్రశ్నించారు. మిగతా2లో...



## నీట్-యూజిసి సోషియాలజీ ప్రశ్నాపత్రం లీక్

**- ఎక్స్ వేదికగా రాహుల్ ఆరోపణలు** 2లో

### విజయమ్మతో కలిసి వైఎస్సార్‌కు

## జగన్ నివాళి..!!



**అమరావతి,మన జనప్రగతి జూలై 08:** మాజీ సీఎం జగన్ తన తండ్రి వైఎస్సార్ కు నివాళి అర్పించారు. వైఎస్సార్ జన్మదినం సందర్భం గా కుటుంబ సభ్యులతో కలిసి జగన్ ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. తల్లి విజయమ్మ.. భారతి సహా పలువురు పార్టీ నేతలు జగన్ తో కలిసి నివాళి అర్పించారు. వైఎస్సార్ తీసుకొచ్చిన సంస్కరణలు..అమలు చేసిన పథకాలను పార్టీ నేతలు ప్రస్తావించారు. జగన్ పులివెందులలో రెండో రోజు పర్యటన కొనసాగుతోంది.మాజీ సీఎం జగన్ ఇడుపులపాయలో మిగతా2లో...

### చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు

## వదిలేస్తున్నారు

- చెరువుల ఎండిపోతున్నా నీళ్లు ఎత్తి పోయడం లేదు
- దేవాదుల ప్రాజెక్టు నుంచి కూడా నీళ్లు ఎత్తి పోయరా..?
- తుమ్మడిహట్టి వద్ద అనుమతులు అంటే ఆనాడే ఎందుకు కట్టలేదు
- క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన మిమ్ములను ఉరితీసినా పాపం లేదు
- మీడియా సమావేశంలో ఫైర్ అయిన మాజీమంత్రి హరీష్ రావు



**హైదరాబాద్,మన జనప్రగతి జూలై 08:** గోదావరిలో నీళ్లు ఉన్నా ఎత్తిపోయకపోవడం క్రిమినల్ నెగ్లిజెన్స్ కిందకి వస్తుందని.. మిమ్మల్ని ఉరి తీసినా తప్పు లేదని సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఫైర్ అయ్యారు. గురువు చంద్రబాబుకు దక్షిణ చెల్లించడానికే గోదావరి నీళ్లను వదిలేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. చంద్రబాబుకు గురుదక్షిణ చెల్లించేందుకే సీఎం రేవంత్ రెడ్డి నీటిని కిందకి వదులు తున్నాడన్నారు. ధర్మసాగర్, రామప్ప చెరువులు ఖాళీగా ఉంటే ఎందుకు నింపడం లేదన్నారు. కాళేశ్వరం కింద ప్రాజెక్టుల్లో నీళ్లు నింపి రైతులకు ఇవ్వాలని ఎందుకు అనుకోవడం లేదన్నారు. ఈ రోజు కూడా సమ్మక్క సాగర్ బ్యారేజీలో 1,08,000 క్యూసెక్కుల వరద ప్రవాహం ఉంది. దేవాదుల ప్రాజెక్టు అన్ని ఫేజులు కలిపి ఒక్కరోజులో 2,542 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోయ వచ్చన్నారు. మిగతా2లో...



## మతాల మధ్య చిచ్చు పెట్టే యత్నం

**హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు**

**వారికి జగన్ వత్తాసు పలకడం మరీ దారుణం**

**మండిపడ్డ మంత్రులు ఆనం, సత్యకుమార్ యాదవ్**

**అమరావతి,మన జనప్రగతి జూలై 08:** భారతీయులు, హిందువుల మనోభవాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేస్తున్న వారిని జగన్ సమర్థించడం, చిచ్చు పెట్టేలా చేయడం దారుణమని ఎపి మంత్రులు తీవ్రంగా మండిపడ్డారు. రాజకీయంగా ఉపయోగించుకునేందుకు ఇలాంటి నీచానికి దిగజారుతారా అని ప్రశ్నించారు. ఇలాంటి వారిని గొడ్డలి పార్టీ మిగతా2లో...

### ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై

## దుష్ప్రచారం

- సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి
- బిజెపి నేతలతో కలసి కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషితో భేటీ



**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూలై 08:** ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ దుష్ప్రచారం చేస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి కేంద్రం అంగీకారం తెలిపిందని పేర్కొన్నారు. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో విఫలమైందని ధ్వజమెత్తారు.బుధవారం) కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని తెలంగాణ బీజేపీ నేతలు ఢిల్లీలో కలిశారు. ధాన్యం కొనుగోళ్లు, బియ్యం సేకరణ అంశాలపై కేంద్రమంత్రికి బీజేపీ నేతలు విజ్ఞాపనపత్రం అందజేశారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్యేలు వెంకట రమణారెడ్డి, పాయల శంకర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, తెలంగాణ బీజేపీ కిసాన్ మోర్చా నేతలు మిగతా2లో...

మనజనప్రగతి

09 - 07 - 2026

# ధాన్యం కొనుగోళ్లలో కేంద్రంపై దుష్ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. తాము చేపట్టిన రైతుగోస ఉద్యమం తర్వాత ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసిందని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రైస్ మిల్లుల్లో మిల్లింగ్ వేగవంతం చేసి ఈఅఎకి బియ్యాన్ని పంపాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు, మిల్లింగ్‌లో సరైన విధంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేయాలని సూచించారు. ఖరీఫ్ 2024-25లో 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం అంగీకరిస్తే ఈరోజు వరకు 13 నుంచి 14 శాతం బియ్యం కూడా ఎందుకు పంపలేదని ప్రశ్నించారు. 2024-26 ఖరీఫ్ సీజన్‌లోని బియ్యం ఇంకా ఈఅఎకి చేరలేదని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇదేవిధంగా వ్యవహారిం చారని చెప్పుకొచ్చారు. ధాన్యం కొనుగోళ్ల కోసం ఔఅఆఅ ద్వారా రాష్ట్రాలకు కేంద్రం రుణాలు ఇస్తోందని వివరించారు. 2024-26లో రూ.37 వేల కోట్లు రాష్ట్రానికి రుణాలు ఇచ్చామని వెల్లడించారు. 2026-27లో కూడా సుమారు రూ.23 వేల కోట్లు రుణాలు ఇచ్చామని తెలిపారు. ఢిల్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ధర్నా చేయాలని.. వాస్తవాలు చెబుతామని అన్నారు. కేంద్రం చిత్తశుద్ధితో పనిచేస్తోందని స్పష్టం చేశారు. రైతుల ధాన్యం ఉత్పత్తి స్థాయికి తగ్గట్లుగా మౌలిక వసతులు పెంచాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇచ్చే సన్నబియ్యంలో 70 శాతం నిధులను కూడా కేంద్రమే ఇస్తోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగం పండించిన పంట సేకరణ విషయంలో 54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. తాము చేపట్టిన రైతు గోస ద్వారా రైతుల ఆందోళనను స్వయంగా చూశామని తెలిపారు. తెలంగాణ రైతులను ఆదుకోవాలని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసి విజ్ఞప్తి చేశామని అన్నారు. అదనపు ధాన్యం కొనుగోలుకు కేంద్రం అంగీకరించినందుకు కేంద్రమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. 2013-14లో అప్పటి యూపీఏ- 2లో కాంగ్రెస్ ప్రభుత్వం 24.32 లక్షల మెట్రిక్ టన్నులనూ మాత్రమే ధాన్యం కొనుగోళ్లు చేసిందని ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ హయాంలో కేందప్రభుత్వం 146.33 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో కొన్నదానికంటే 6 రెట్లు ఎక్కువగా మోదీ హయాంలో కొనుగోలు చేశామని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో కేంద ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామని అన్నారు. వరికి రూ.2369 ఓ÷ూఖ చెల్లిస్తున్నామని, కాంగ్రెస్ హయాంలో వరికి రూ.1300 ఓ÷ూఖ ఇచ్చిందని తెలిపారు. వడ్ల కొనుగోలుకు రూ.34891 కోట్లని తెలంగాణలో ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఇచ్చిందని చెప్పారు. రాష్ట్ర ప్రజలు, రైతుల పక్షాన తాము నిలబడతామని మాటిచ్చారు. ధాన్యం కొనుగోళ్లను కేంద్రం చేస్తే మర ఆడించి బియ్యం పంపడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆరు నెలల సమయం ఎందుకు పడుతోందని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు.

# నీట్-యూజిసి సోషియాలజీ ప్రశ్నాపత్రం లీక్

## ఎక్స్ వేదికగా రాహుల్ ఆరోపణలు

**న్యూఢిల్లీ,మన జనప్రగతి జూలై 08:** నీట్-యూజీ పరీక్ష వివాదంపై ఇంకా కొనసాగుతుండగానే యూజీసీ-నెట్ సోషియాలజీ ప్రశ్నపత్రంపై మరోసారి లీక్ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా చేసిన ఆరోపణలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. యూజీసీ-నెట్ పరీక్షకు ముందు 100 పేజీల పీడీఎఫ్ ఒకటి బయటకు వచ్చిందని రాహుల్ గాంధీ తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. అందులో సుమారు 90 ప్రశ్నల వరకు ఒరిజినల్ సోషియాలజీ క్వశ్చన్ పేపర్‌లోని ప్రశ్నలతో సరిపోలాయన్నారు. ఈ ప్రశ్నపత్రం బిహార్, ఉత్తర్‌ప్రదేశ్, హరియాణా, ఢిల్లీ, రాజస్థాన్‌లో సుమారు రూ.2.25 లక్షలకు అమ్ముడుపోయిందని ఆయన ఆరోపించారు. ఇదే



నెట్‌వర్క్ సీఎస్ఐఆర్-నెట్, హెచ్‌టీఈటీ, ఏడీఏ వంటి పరీక్షల ప్రశ్నపత్రాలను కూడా సరఫరా చేస్తోందనీ రాహుల్ పేర్కొన్నారు. గత జూన్ 30న జరిగిన ఈ ప్రశ్నపత్రం పరీక్షకు ముందే లీకైందని వచ్చిన మీడియా కథనాలనూ ప్రస్తావించారు రాహుల్. కాగా.. రోహ్‌తక్(హరియాణా)లో ఇద్దరు విద్యార్థి నాయకులు ఓ వీడియోనూ పోస్ట్ చేస్తూ.. పరీక్షకు ముందే బోధించిన 2 ప్రశ్నపత్రాల సెట్లలో ఒకటి అసలు దానితో సరిపోలుతోందని పేర్కొన్నారు. కాగా.. ఈ పరీక్షకు హాజరైన పలువురు అభ్యర్థులు ప్రశ్నపత్రంలో అనేక అక్షర, వ్యాకరణ దోషాలు సహా క్లారిటీలేని ప్రశ్నలున్నాయనే వ్యాఖ్యలు చేశారు. దీనికి సంబంధించి కొందరు పలు ఉదాహరణలను కూడా సోషల్ మీడియాలో పంచుకున్నారు. ముఖ్యమైన సామాజిక శాస్త్రవేత్తల పేర్లను తప్పుగా ముద్రించడం సహా సంబంధంలేని ప్రశ్నలను అడిగారని వారు పేర్కొన్నారు. మొత్తం 150 ప్రశ్నల్లో కనీసం 67 ప్రశ్నలు గతంలో నిర్వహించిన 2024 పరీక్షలో వచ్చిన వాటితో పోలి ఉన్నాయని, కనీసం బహుళైచ్ఛిక ప్రశ్నల సమాధానాల క్రమమూ మారలేదని ఆరోపించారు. అయితే.. ఈ ఆరోపణలపై జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ) నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక స్పందనా రాలేదు.

# మతాల మధ్య చిచ్చు పెట్టే యత్నం

(మొదటి పేజీ తరువాయి)

సమర్థించడం భారత రాజ్యాంగానికి తూట్లు పొడవడమేనని ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కించపరుస్తూ రాజ్యాంగానికి పెడర్థాలు తీసి ప్రజల మనోభవాలను దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. సమాజాన్ని తమవైపు తిప్పుకోవడానికి మత విద్వేషాలు రెచ్చగొడతారా అని మంత్రి ఆనం ప్రశ్నించారు. ఒక వ్యక్తి రావణ్ పేరుతో హిందువుల మనోభవాలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తూ పీఠాధి పతులను కూడా విమర్శించే స్థాయికి జగన్ అండ్ కో వెళ్లిపోయారని మండిపడ్డారు. ఇలాంటి వాటిని ప్రోత్సహించాలని రాజారెడ్డి రాజ్యాంగంలో రాసుకు న్నారా? అని ప్రశ్నించారు. సామాన్యుల మనుగడను దెబ్బతీసే ప్రయత్నాన్ని ప్రోత్సహిస్తున్న జగన్ రెడ్డి వెంటనే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆర్టికల్ 19(1ఏ) భావస్వేచ్ఛను ప్రతి ఒక్కరికీ కల్పించినట్లే... మత విశ్వాసాలను, స్వేచ్ఛను పరిరక్షించే హక్కులను రాజ్యాంగం కల్పించిందని మంత్రి ఆనం తెలిపారు.

రాజ్యాంగం ఇవ్వని భావ ప్రకటన స్వేచ్ఛ తమకుందని చెప్పుకుంటూ అనేక వర్గాలను, మతాలను వేరు చేయాలని జోసఫ్ రావణ్ అనే వ్యక్తి ద్వారా జగనే చేయిస్తున్నారని ఆరోపించారు. మతాలను అగౌరవపరచమని ఏ రాజ్యాంగం చెప్పిందో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారిపై చట్టాలు తన పని తాను చేసుకోవాల్సి ఉందని మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. కులమత విద్వేషాలు పెంచేలా చేస్తున్నా రని మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. రాజకీయంగా సానుకూల వాతావరణం ఉన్నప్పుడు లబ్ది పొందాలని ప్రతిపక్షాలు చూస్తున్నాయని విమర్శి ంచారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లా డుతూ.. చట్ట పరిధిలో మత విద్వేషాలు రేకెత్తిస్తున్న వారిపై చర్యలు తప్పవన్నారు. పక్క రాష్ట్రాల నుంచి వీడియో మెసేజ్‌లు పంపుతూ విద్వేషాలు రేకిస్తు న్నారని ఆరోపించారు. హిందుత్వ మూలాలు దెబ్బతీసే లా కుట్రపూరితంగా జగన్ మాట్లాడారంటూ విరుచుకు పడ్డారు. విద్వేషాలకు ఊతమిచ్చేలా నటుడు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. జగన్ హయాంలో మూడు ప్రాంతాలనూ అభివృద్ధి చేయలేదని మంత్రి విమర్శించారు. మావిగన్ అనే అసంబద్ధమైన వాదన తీసుకొచ్చారన్నారు. పొంతన లేకుండా మాట్లాడుతున్న మాటలను ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. స్థానిక ఎన్నికల కోసం ప్రత్యేక ఆలోచనలు జరుగుతున్నా యని.. స్థానిక ఎన్నికల్లో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అభివృద్ధిపై ముందుకెళతామని చెప్పారు. త్వరలోనే స్థానిక ఎన్నికల్లో ఎవరు.. ఎక్కడ పోటీ చేయాలనే దానిపై పార్టీ అధినాయకత్వాలు నిర్ణయిస్తాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# చంద్రబాబు కోసమే గోదావరి నీళ్లు వదిలేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

సాధారణంగా దేవాదుల మోటర్లు 71 మీటర్ల నీళ్లు ఉంటే పనిచేస్తాయి, కానీ ఇప్పుడు 75 మీటర్ల నీళ్లు ఉన్నాయి. అంటే నీళ్లు ఉండి కూడా కావాలని ఎత్తిపోయడంలేదని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టులో సగానికి పైగా మోటార్లు అసలు ఆన్ చేయలేదు.మీ నిర్లక్ష్యం వల్ల ఉమ్మడి వరంగల్ జిల్లాలో దాదాపు 80శాతం చెరువులు ఎండిపోయి ఉన్నాయన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొద్దని నిపుణులు ఎక్కడా చెప్పలేదని.. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ నిర్మించేందుకు అనుకూలంగానే ఉందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు స్పష్టం చేశారు. మేడిగడ్డ నుండి 160టీఎంసీల నీళ్లు మిడ్ మానేరు తీసుకువెళ్లేందుకు పరిస్థితులు అనుకూలిస్తాయా లేదా అన్న దాని గురించి మా కమిటీ వేశారని రిటైర్డ్ ఇంజనీర్లు చెప్పారు. పీసీ ఘోష్ కమిషన్‌కు కూడా ఈ రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ నివేదిక ఇచ్చిందని హరీశ్ రావు అన్నారు. మేడిగడ్డ దగ్గర బ్యారేజ్ కట్టొచ్చు కానీ నేరుగా మిడ్ మానేరుకు నీరు తీసుకెళ్లడం సాధ్యం కాదని ఆనాడు కమిటీ చెప్పింది. కమిటీ సూచనల మేరకు నేరుగా నీళ్లు తరలించే ప్రతిపాదనను బీఆర్ఎస్ ప్రభుత్వం ఉపసంహరించుకుందని రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ పీసీ ఘోష్ కమిషన్‌కు నివేదిక ఇచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మేము చెప్పినట్టే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిందని అఫిడవిట్ రూపంలో పీసీ ఘోష్ కమిషన్‌కు రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ తెలిపింది. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీ రిపోర్టు పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. మేడిగడ్డ దగ్గర చిన్న రబ్బర్ డ్యామ్ వేసి మోటార్లు ఆన్ చేసి కాళేశ్వరం నీళ్లు వాడుకోవచ్చని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంజనీర్లు ఒక రిపోర్ట్ ఇచ్చారని.. ఉత్తమ్ కుమార్ రెడ్డి నీకు చిత్తశుద్ధి ఉంటే ఆ రిపోర్ట్ బయట పెట్టాలని హరీశ్ రావు సవాల్ విసిరారు. ఆ రిపోర్ట్ ఇచ్చిన వారం రోజుల్లోనే ట్రాన్స్‌ఫర్ చేసి పోస్టింగ్ ఇవ్వకుండా రిటైర్ చేశారు. మీకు కాళేశ్వరం అంటే అంత పగా, ప్రతీకారం ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెగిటివ్ మైండ్‌సెట్‌తో ఉన్నారని హరీశ్ రావు వ్యాఖ్యానించారు. కన్నెపల్లి మోటార్లు ఆన్ చేయమంటే ఎన్‌డీఎస్ఏ సాకు చెబుతున్నారని.. మరి సమ్మక్క బ్యారేజీ మోటార్లు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. ఈ నిమిషానికి సమ్మక్క బ్యారేజీ దగ్గర లక్ష క్యూసెక్కుల ప్రవాహం ఉందని చెప్పుకొచ్చారు. గోదావరి నీళ్లు తీసుకోవాలన్న కనీస సోయి లేదని విరుచుకుపడ్డారు. చెరువులు నింపుకునే అవకాశం ఉన్నా.. నింపడం లేదన్నారు. దేవాదుల మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదని తెలిపారు. మోటార్లు ఆన్ చేయకుండా.. నీళ్లను దిగువకు వదులుతున్నారని అన్నారు. గురుదక్షిణగా తెలంగాణ నీటిని ఏపీకి వదులుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌ది నేరపూరిత నిర్లక్ష్యమని మాజీ మంత్రి విమర్శలు గుప్పించారు. క్రిమినల్ నెగ్లిజెన్స్‌కు పాల్పడిన రేవంత్, ఉత్తమ్‌ను ఉరితీసినా తప్పులేదన్నారు. అబద్దానికి ప్యాంటు షర్ట్ వేస్తే సీఎం రేవంత్ అని.. అబద్దాల్లో ఆయనను మించినవారు లేరంటూ దుయ్యబట్టారు. నిన్నటి రేవంత్ ప్రసంగంలో సొల్లు తప్ప.. నిజం లేదని అన్నారు. తుమ్మిడిహెట్టికి అనుమతులున్నాయని అబద్దాలు చెప్పారని.. అనుమతు లుంటే తట్టెడు మట్టి ఎందుకు తీయలేదని నిలదీశారు. 8 ఏళ్లు కేంద్రం, రాష్ట్రం, మహారాష్ట్రలో అధికారంలో ఉండి ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు.

# దక్షిణ కొరియాలో కొనసాగుతున్న లోకేశ్ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఇంటిగ్రేటెడ్ ఫుట్‌వేర్ కాంపోనెంట్ , మెటీరియల్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని లోకేశ్ సూచించారు. ఏపీలో నెక్ట్స్‌జెన్ అథ్లెటిక్ ఫుట్‌వేర్ ఆర్అండ్‌డీ, ఆసియా-పసిఫిక్ ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. కుప్పం కేంద్రంగా దక్షిణ భారత సమగ్ర ఫుట్‌వేర్ తయారీ క్లస్టర్‌కు ప్రతిపాదన చేశారు. తిరుపతిలో విడిభాగాల తయారీ, విశాఖపట్నంలో డిజైన్, లాజిస్టిక్స్ హబ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. ఏపీలో టైర్-1, టైర్-2 వెండర్లతో సప్లయర్ మీట్ నిర్వహించాలని హ్వాసంగ్‌కు ఆహ్వానం పలికారు. కుప్పంలో రూ.900 కోట్లతో గ్రీన్‌ఫీల్డ్ నాన్ - లెదర్ ఫుట్‌వేర్ ఎలాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు హ్వాసంగ్ ప్రతినిధులు తెలిపారు. ఏడాదికి 2 కోట్ల జతల స్పోర్ట్స్ షూల తయారీ లక్ష్యంగా హ్వాసంగ్ ప్లాంట్ ఏర్పాటు చేయనుందని ప్రతినిధులు వివరించారు. అడిడాస్ సహా గ్లోబల్ బ్రాండ్లకు క్షఇఓ సరఫరాదారుగా హ్వాసంగ్ ఉండనుందని వెల్లడించారు. తొలి దశలో ఎగుమతులు.. ఆపై దేశీయ మార్కెట్‌పై దృష్టి సారించినట్లు చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని హ్వాసంగ్ ప్రతినిధులు తెలిపారు. అలాగే బుసాన్‌లోని షూఆల్స్ స్మార్ట్ హెల్త్‌కేర్ ఫుట్‌వేర్ ఫ్యాక్టరీని మంత్రి లోకేశ్ సందర్శించారు. అధునాతన టెక్నాలజీతో బూట్ల తయారీ ప్రక్రియను పరిశీలించారు. మెడికల్ మాగ్నెటిక్ జనరేటర్లు, స్మార్ట్ చిప్‌లతో తయారయ్యే షూస్‌పై ఆసక్తి కనపరించారు. పాదాల ఆరోగ్యానికి ప్రత్యేక వైబ్రేషన్ చిప్ టెక్నాలజీని లోకేశ్ పరిశీలించారు. రక్తప్రసరణ మెరుగుదల, కండరాల అలసట తగ్గించే స్మార్ట్ ఫుట్‌వేర్ తయారీ గురించి ఆయన తెలుసుకున్నారు. 'పాదరక్షలు, షూ లేసులు, మెటల్ హార్డ్‌వేర్, అనుబంధ పరికరాల తయారీలో పేరెన్నికగన్న బూ యంగ్ గ్రూప్ సీఈవో , ప్రెసిడెంట్ డైరెక్టర్ ర్యాన్ కాంగ్, బిజినెస్ స్ట్రాటజీ ,ప్లానింగ్ మేనేజర్ మిల్లీ రిచర్డ్‌సన్‌లతో బుసాన్‌లో సమావేశ మయ్యాను. ఆంధ్రప్రదేశ్‌లో బూ యంగ్ గ్రూప్ పాదరక్షలు, విడిభాగాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశాను. సింగిల్ విండో విధానంలో అనుమతులతోపాటు రాష్ట్రంలో ప్రధాన పారిశ్రామిక జోన్లలో కంపెనీ ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కనెక్టివిటీ సిద్ధంగా ఉన్నాయని వివరించాను' అని లోకేశ్ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# ఎపిలో హాస్టల్,గురుకులాల మెస్ ఛార్జీల పెంపు

(మొదటి పేజీ తరువాయి)

మెస్ ఛార్జీల పెంపుతో విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించవచ్చని తెలిపారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో విద్యార్థులకు సొంతిళ్లు మాదిరిగా సౌకర్యాలు కల్పిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.

# ఎస్సీలను పావులుగా వాడుకుంటున్నారు

(మొదటి పేజీ తరువాయి)

సినిమా తారలు, యూట్యూబర్స్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. వీరిపై ఎందుకు దేశద్రోహం కేసులు పెట్టకూడదని ప్రశ్నించారు. ఉపా చట్టం కింద కేసులు ఎందుకు పెట్టకూడదో చెప్పాలన్నారు. అధికారంలోకి వచ్చేందుకు ఎస్సీలను వాడుకుంటున్నారని ఆరోపించారు. విదేశీ శక్తులు కూడా కుట్రలో పాలు పంచుకుంటున్నాయన్నారు. విద్రోహ కార్యకలాపాలు చేసే వాళ్లు అందరూ ఇక్కడకు చేరుకుంటున్నారని తెలిపారు. హైకోర్టు తీర్పును ఉద్దేశించి పలువురు సభలు పెట్టి మాట్లాడుతున్నారని అన్నారు. ఏపీలో పెద్ద నాటకం జరుగుతోందని మాధవ్ అన్నారు. జోసెఫ్ తన పేరును రావణ్ అని మార్చుకున్నారని తెలిపారు. హిందువులపై విషం కక్కుతున్నారని వ్యాఖ్యానించారు. సంఘ విద్రోహ శక్తులను రాష్ట్రంలో తిరగనివ్వకూడదని మాధవ్ పేర్కొన్నారు.

# తప్పుడు కూతలు కూసే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. వారిద్దరు ఏ సంస్కృతికి వారసులు? అని నిలదీశారు. వారి తండ్రులు, తాతలు ఎవరు మూలాలు ఎక్కడ? అని ప్రశ్నల వర్షం కురిపించారు. తప్పుగా మాట్లాడిన వారికి చట్టం, సమాజం బుద్ధి చెప్పాలని విజయసాయి రెడ్డి హెచ్చరించారు. అలాంటివారికి యావ జ్జీవం లేదా ఉరిశిక్ష వేసినా తప్పులేదని విజయసాయి రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. అభ్యంతర వ్యాఖ్యలతో దాడి చేయడం ఫ్యాషన్ అయిపోయిందని విమర్శించారు. మతం మారిన కొన్ని కులాల్లోని కుటుంబాలు.. హిందుత్వంపై విషం చిమ్ముతున్నాయని ధ్వజమెత్తారు. జోసెఫ్ రావణ్, సినీనటుడు ప్రకాశ్‌రాజ్‌ను వైసీపీ సమర్థించడ మంటే.. దేశంపై చేస్తున్న దాడిగానే పరిగణించాలని అన్నారు. దేశద్రోహ కుట్రలపై ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలని విజయసాయి రెడ్డి సూచించారు.

# విజయమ్మతో కలిసి వైఎస్సార్‌కు జగన్ నివాళి..!!

(మొదటి పేజీ తరువాయి)

తన కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్ కు నివాళి అర్పించారు. వైఎస్సార్ 77వ జన్మదినం సందర్భంగా తల్లి విజయమ్మ, భారతి సహా పలువురు కుటుంబ సభ్యులు ఇడుపులపాయకు చేరుకున్నారు. రెండు రోజులుగా పులివెందులలో ఉన్న జగన్ ప్రజాదర్బార్ నిర్వహించారు. పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. టెట్ పరీక్ష పైన పలువురు ఉపాధ్యాయులు జగన్ ను కలిసారు. ఈ సమస్య పైన కేంద్రంతో చర్చిస్తామని జగన్ హామీ ఇచ్చారు. అవినాశ్ రెడ్డి సహా పార్టీ నేతలతో స్థానిక అంశాల పైన చర్చించారు. వారికి కీలక దిశా నిర్దేశం చేసారు. స్థానిక ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని.. కేడర్ మొత్తం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇక, ఈ రోజు ముఖ్య నేతలతో కలిసి ఇడుపులపాయకు వచ్చారు.తల్లి విజయమ్మ...కుటుంబ సభ్యులతో కలిసి వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళి అర్పించిన జగన్.. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. తల్లి విజయమ్మ సైతం ఇందులో పాల్గొన్నారు. జగన్ ను విజయమ్మ ఆప్యాయంగా దగ్గరకు తీసుకున్నారు. తరువాత ఇడుపులపాయలో ముఖ్యులతో జగన్ సమావేశమయ్యారు. పులివెందులతో సహా రాష్ట్రంలోని అంశాల పైన చర్చించారు. ఇక, వైఎస్సార్ జన్మదినాన్ని వైసీపీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. పార్టీ ప్రధాన కార్యాలయంలోనూ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో వైఎస్సార్ జన్మదిన వేడుకలు కొనసాగుతున్నాయి. వైఎస్సార్ సేవలను గుర్తు చేసుకుంటున్నారు.

# కారుణ్య మరణాలకు మార్గం సుగమం

## - సుప్రీం మార్గదర్శకాలను ఆమోదించిన ఎపి ప్రభుత్వం

**అమరావతి,మన జనప్రగతి జూలై 08:** చివరి దశలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగుల విషయంలో కీలక నిర్ణయం తీసుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం తెలిపిన తాజా మార్గదర్శకాలతో కారుణ్య మరణాలకు సంబంధించిన విధానానికి చట్టబద్ధమైన రూపం లభించింది. ఈ నిర్ణయం సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా తీసుకున్న చర్యగా ప్రభుత్వం పేర్కొంది. కొత్త మార్గదర్శకాల ప్రకారం, కోలుకునే అవకాశం లేని చివరి దశలో ఉన్న రోగుల విషయంలో నిర్దిష్ట నిబంధనలను అనుసరించి వైద్య బృందం, రోగి కుటుంబ సభ్యులు కలిసి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. ఈ ప్రక్రియలో చట్టపరమైన నిబంధనలు, వైద్య నిపుణుల అభిప్రాయాలు, రోగి హక్కులు అన్నింటినీ పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఇలాంటి అంశాల్లో వైద్యులు, కుటుంబ సభ్యులు చట్టపరమైన సందిగ్ధ పరిస్థితులను ఎదుర్కొనేవారు. తాజా మార్గదర్శకాలతో నిర్ణయ ప్రక్రియకు స్పష్టత రావడంతో పాటు, చట్టబద్ధమైన రక్షణ కూడా లభించనుంది. దీనివల్ల వైద్య సేవల నిర్వహణలో పారదర్శకత పెరగడంతో పాటు అవసరంలేని న్యాయపరమైన ఇబ్బందులు తగ్గే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సకు స్పందించే అవకాశాలు లేని రోగుల కుటుంబాలకు ఈ నిర్ణయం కొంత ఊరటనిచ్చే అవకాశముంది. అయితే ప్రతి కేసును నిర్దేశిత నిబంధనల ప్రకారం పరిశీలించి మాత్రమే తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలుతో ఆంధ్రప్రదేశ్‌లో కారుణ్య మరణాలపై స్పష్టమైన విధానం అమల్లోకి రానుంది.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
09 - 07 - 2026

# మిశ్రమ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలి

**- ఆర్ఎస్కే సిబ్బందికి జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఆదేశం**



**కర్నూలు బ్యూరో/ఆస్పరి మన జనప్రగతి జూలై 08:-**వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఒకే పంటకు పరిమితం కాకుండా మిశ్రమ పంటలు సాగు చేసేలా విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆర్ఎస్కే సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.బుధవారం ఆస్పరి మండలంలోని గ్రామ సచివాలయం1, 2లను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, రైతులతో మాట్లాడి మిశ్రమ పంటల ప్రయోజనాలను వివరించారు. గ్రామంలో ఒకే పంట, మిశ్రమ పంటల సాగు విస్తీర్ణం, యూరియా, వేరుశనగ, కంది విత్తనాల పంపిణీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాల నేపథ్యంలో రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని చెప్పారు.ఒకే పంట సాగు చేస్తే ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం ఎక్కువగా ఉంటుందని, మిశ్రమ పంటల సాగుతో ఆదాయ భద్రత లభిస్తుందని రైతులకు వివరించారు. సచివాలయ సేవలపై ఆరా తీసిన కలెక్టర్, అంగవైకల్యంతో ఉన్న బాలుడికి పెన్షన్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సదరం సర్టిఫికెట్, బాల్య వివాహాల నివారణ, అక్షరాంధ్ర కార్యక్రమాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు.జింకల వల్ల పంటలకు నష్టం, నీటి సమస్యలను రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డీపీఓ భాస్కర్, సర్వశిక్ష అభియాన్ పీవో లోకరాజ్, ఎంపీడీవో గీతావాణి తదితరులు పాల్గొన్నారు.

# మహానేత వైఎస్సార్ ఆశయాలు చిరస్మరణీయం

- **దేవనకొండలో ఘనంగా 77వ జయంతి వేడుకలు**
- **విగ్రహానికి నివాళులు.. కేక్ కట్ చేసి జయంతి నిర్వహణ**



**దేవనకొండ మన జనప్రగతి జూలై 08:-**ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ఆశయాలు చిరస్మరణీయమని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, గ్రేటర్ రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల సాధన టాస్క్‌ఫోర్స్ జిల్లా కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్ రెడ్డి అన్నారు. దేవనకొండలో బుధవారం నిర్వహించిన వైఎస్సార్ 77వ జయంతి వేడుకల్లో ఆయన మహానేత విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేశారు.సంక్షేమ పాలనకు మార్గదర్శివైఎస్సార్ పాలన సంక్షేమానికి మరో పేరని, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఆరోగ్యశ్రీ, 108, 104 సేవలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని సురేందర్ రెడ్డి కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా అదే ప్రజాసేవా మార్గంలో పేదలకు అండగా నిలిచారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్, జడ్పీటీసీ కిట్టు, ప్రేమనాథ్ రెడ్డి, నారాయణ రెడ్డి, లుముంబా, సుధాకర్, అరుణ్ కుమార్, అంజి, వెలమకూరు ధనుంజయ, కేశన్నతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలి జిల్లాలో విస్తృత పర్యటన




**మదనపల్లె మన జనప్రగతి జూలై 08:-**రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజమల దేవి అన్నమయ్య జిల్లాలో రెండో రోజు విస్తృతంగా పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ, సంక్షేమ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, రేషన్ దుకాణాలు, ఎంఎల్ఎస్ పాయింట్లను తనిఖీ చేశారు. వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.కురబలకోటలోని పీహెచ్‌సీ, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి వైద్య, విద్యా, పోషకాహార సేవలపై ఆరా తీశారు. ముదివీడు కేజీబీవీ, గుర్రంకొండ గురుకుల బాలికల పాఠశాలను పరిశీలించారు. జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి భోజనం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.చిన్నమండెంలోని ఏపీ మోడల్ స్కూల్, గోదాం, ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేసిన సందర్భంగా బియ్యం బస్తాల తూకంలో వ్యత్యాసం గుర్తించారు. 50 కిలోల బదులు 40 నుంచి 42 కిలోల బరువు మాత్రమే ఉండటంతో సంబంధిత అధికారులను వివరణ కోరారు. ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పర్యటనలో జిల్లా సరఫరాల అధికారి రెడ్డి చంద్రిక, ఐసీడీఎస్ పీడీ హైమావతి, పౌర సరఫరాలు, లీగల్ మెట్రాలజీ, ఫుడ్ సేఫ్టీ, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లెడబుడకల రైతులకు వేరుశెనగ విత్తనాల పంపిణీ

**రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ చేతుల మీదుగా పంపిణీ**

**రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ**

**దేవనకొండ మన జనప్రగతి జూలై 08:-**దేవనకొండ మండలంలోని జిల్లెడబుడకల గ్రామంలో బుధవారం రైతులకు వేరుశెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూ పరిధిలోని అర్హులైన రైతులకు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ చేతుల మీదుగా వేరుశెనగ విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులకు అవసరమైన వ్యవసాయ ఇన్‌పుట్లను సకాలంలో అందించడం ద్వారా సాగుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రికవరీ చేసిన 679 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత

**మొబైల్ ఫోన్ల విలువ రూ.1.36 కోట్లు.**

**కర్నూలు బ్యూరో మన జనప్రగతి జులై 08:-**కర్నూలు సైబర్ ల్యాబ్,కర్నూలు పోలీసులు రికవరీ చేసిన 679 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధితులకు అందజేశారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో " మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్ల ను బాధిత ప్రజలకు అందజేశారు.ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు.ఈ రోజు కర్నూలు జిల్లా పోలీసులు,సైబర్ ల్యాబ్ పోలీసులు 5 వ విడతలో 679 ( విలువ రూ.1కోటి 36 లక్షలు) మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు.ఇప్పటి వరకు మొత్తం 5 విడతలలో 3081 మొబైల్స్ (రూ. 6 కోట్ల 20 లక్షల విలువ గల ఫోన్లు ) రికవరీ చేసి అందజేయడం జరిగిందన్నారు.మొదటి విడతలో 600 మొబైల్స్ రూ. 1 కోటి 20 లక్షలు.రెండవ విడతలో 604 మొబైల్స్ రూ. 1 కోటి 30 లక్షలు.మూడవ విడతలో 669 మొబైల్స్ రూ. 1 కోటి 20 లక్షలు.నాలవ విడతలో 529 మొబైల్స్ రూ. 1 కోటి 10 లక్షలు.ఐదవ విడతలో 679 మొబైల్స్ రూ. 1 కోటి 36 లక్షలు.ఎవరైనా మొబైల్ పోగోట్టుకుంటే వెంటనే కర్నూలు పోలీసు వెబ్ సైట్ కు http://Kurnoolpolice.in/mobiletheft వెళ్ళి పోగోట్టుకున్న మొబైల్ ఐ.ఎం.ఈ వివరాలు




తెలియజేస్తే సెల్ ఫోన్ రికవరీ చేసేందుకు కర్నూలు పోలీసులు కృషి చేస్తారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వారు సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సి.ఈ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చన్నారు.కేరళ, మహరాష్ట్ర , ముంబాయి, రాజస్థాన్, కర్ణాటక పలు జిల్లాల నుండి రికవరీ చేయడం జరిగిందన్నారు. ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవితంలో ఒక భాగంగా ఉందన్నారు.ప్రతి రోజూ ప్రతి పనిలో మొబైల్ ఉపయోగం ఉంటుందన్నారు.ఆన్ లైన్ బ్యాంకు ఖాతా వ్యవహారాలు ,పర్సనల్ వివరాలు, మొబైల్ బ్యాంకింగ్,ఫోన్ నెంబర్లు, వ్యాపార లావా దేవిలు, అటాచ్ మెంట్స్, పాస్ వర్డ్స్, సెంటిమెంట్స్, ఇలా చాలా మిస్ అవుతూ ఉంటారన్నారు. మొబైల్స్ పోగొట్టుకున్నప్పుడు క్రిమినల్స్ చేతికి వెళితే బ్యాంకు ఖాతాలను దుర్వినియోగం చేసే అవకాశం ఉందన్నారు. ఇప్పుడు వచ్చే మొబైల్స్ లలో కొత్త




సెక్యూరిటి ఫీచర్స్ వస్తున్నాయన్నారు. తెలుసుకుని యాక్టివేట్ చేసుకోవాలన్నారు. ఫోన్ హ్యాకింగ్ అయినా, పొగోట్టుకున్న డేటా క్రిమినల్స్ చేతికి వెళ్ళదన్నారు. మొబైల్స్ రికవరీ చేసిన పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించి , ప్రశంసా పత్రాలు అందజేశారు. నందికొట్కూరుకు చెందిన హిదయతుల్లా ఫోన్‌ను కేరళ నుండి, ఆదోనికి చెందిన రామాంజనేయులు ఫోన్‌ను మహారాష్ట్ర నుండి, దేవరగట్టుకు చెందిన హరికృష్ణ ఫోన్‌ను ముంబై నుంచి, ఆదోనికి చెందిన ఎ. వెంకటేశ్వరరావు ఫోన్‌ను రాజస్థాన్ నుంచి, కర్నూలుకు చెందిన భాను ఫోన్‌ను కర్ణాటక నుంచి రికవరీ చేసి ఇచ్చినందుకు జిల్లా ఎస్పీకి, సైబర్ ల్యాబ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఎస్పీ గారితో పాటు కర్నూలు ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, సిఐలు మధుసుధన్ రావు , శివశంకర్, సైబర్ ల్యాబ్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి , సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం పోలీసులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో వసతి గృహాలన్నింటిలో మెష్ మరమ్మతులు పూర్తి చేయాలి

**వసతి గృహాల విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి సంరక్షించడం మన బాధ్యత: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు బ్యూరో /ఆస్పరి మన జనప్రగతి జూలై 08:-**జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో చినిగిపోయిన విండో మెష్‌ల మరమ్మతులను వారం రోజుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.వసతి గృహాల విద్యార్థులను సొంత పిల్లల్లా భావించి వారి ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.బుధవారం ఆస్పరి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఎస్సీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, టాయిలెట్ల మరమ్మతులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, గదుల పరిశుభ్రత, లైట్లు, ఫ్యాన్ల పనితీరును పరిశీలించారు. పనిచేయని విద్యుత్ పరికరాలను వెంటనే మరమ్మతు చేయాలని ఆదేశించారు.గదుల కిటికీలకు అమర్చిన మెష్‌లు చినిగిపోయినట్లు గుర్తించిన కలెక్టర్, జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో వారం రోజుల్లో మరమ్మతులు పూర్తి చేయాలని, నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థులకు అందిస్తున్న తాగునీటి నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, పెండింగ్‌లో ఉన్న వసతి గృహాలకు ఆర్ఓ ప్లాంట్లు త్వరగా ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే వంటగదిలో ఆహార పదార్థాల గడువు తేదీలను తనిఖీ చేసి, నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు.**చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు త్వరితగతిన నిర్వహణలోకి తీసుకురావాలి** అనంతరం ఆస్పరిలోని ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, జిల్లాలోని అన్ని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను పూర్తిస్థాయిలో నిర్వహణలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరులోగా వర్మీ కంపోస్ట్ తయారీ పూర్తి చేసి, ఇంటింటి చెత్త సేకరణతో వ్యర్థాల నిర్వహణను సమర్థంగా అమలు చేయాలని సూచించారు.ఈ తనిఖీలలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి రాధిక, బీసీ సంక్షేమ అధికారి ప్రసూన, డీపీఓ భాస్కర్, ఎంపీడీఓ గీతవాణి తదితర అధికారులు పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తిలో ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు

**విగ్రహానికి నివాళులు.. కేక్ కటింగ్..**

**పేదలకు అన్నదానం వైఎస్సార్ ఆశయాలను కొనసాగిస్తామని వైఎస్సార్సీపీ నాయకుల వెల్లడి**

**శ్రీకాళహస్తి మన జనప్రగతి జూలై 08:-** శ్రీకాళహస్తిలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి,ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ముందుగా వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలకు పంపిణీ చేసి



పేదలకు అన్నదానం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్, మహిళలకు వడ్డీలేని రుణాలు, ముస్లింలకు రిజర్వేషన్లు వంటి సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చారని గుర్తు చేశారు.అలాగే వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల ద్వారా కోట్లాది మందికి సంక్షేమ ఫలాలు అందించారని,గెలుపుఓటములతో సంబంధం లేకుండా వైఎస్సార్సీపీ శ్రేణులు ప్రజల్లోనే ఉంటూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అంజూరు తారక శ్రీనివాసులు, షేక్ సిరాజ్ బాషా, కొగిలి సుబ్రహ్మణ్యం, కోవి చంద్రయ్య నాయుడు, ఉత్తరాజి శరవణ కుమార్, పఠాన్ ఫరీద్, కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్ రాయల్, పంతులు, పసల సురేష్, గఫూర్, ఫజల్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రతా లోపాలపై ఎమ్మెల్యే ఆగ్రహం..!

**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి జూలై 08:-**ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.ఇటీవల ఓ బయటి వ్యక్తి ఆసుపత్రిలోకి ప్రవేశించి వైద్యుడి కుర్చీలో కూర్చొని రోగులకు మందులు రాస్తున్నట్లు నటించడం, వార్డుల్లో తిరుగుతూ సోషల్ మీడియా కోసం రీల్స్ చిత్రీకరించడం వంటి ఘటనపై ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రిలో ఇలాంటి ఘటన జరుగుతున్న సమయంలో వైద్యులు, సెక్యూరిటీ సిబ్బంది ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రీల్స్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు



తీసుకోవాలని వైద్యాధికారులు, పోలీసు అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆసుపత్రిలో భద్రతా వ్యవస్థను మరింత పటిష్టం చేసి,రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి,సూపరింటెండెంట్ డా.ఆనంద్ బాబు,ఆర్ఎంఓ డా.రూపానంద్, డా.గోపాల్,కలమల్ల బాబు,నర్సింగ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి...
తెలుగు దినపత్రిక
09 - 07 - 2026

## రామాచారి కుటుంబానికి అండగా ఉంటాం: ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి



**లింగాల మన జనప్రగతి జూలై 08:–**మండల పరిధిలోని లోపట్నూతల గ్రామంలో గత నెల 25న హత్య చేయబడ్డ చిన్నారి నిత్విక (4) కుటుంబాన్ని బుధవారం కడప ఎంపీ అవినాష్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సంఘటనపై చిన్నారి నిత్విక తల్లిదండ్రులైన రామాచారి, సృజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కేసు విషయంలో న్యాయపరంగా మీ కుటుంబానికి వైయస్సార్ లీగల్ సెల్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన అన్నారు. దోషులకు కఠిన చర్యలు పడేవిధంగా వైకాపా తరపున తమ వంతు సహాయ సహకారాలు మీ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉంటాయని రామాచారికి హామీ ఇచ్చారు. రామాచారి కుటుంబానికి ఆర్థిక సహకారం కూడా త్వరలోనే వైకాపా పార్టీ తరపున అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్,జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కావలి కోట్రేష్,ఏకగ్రీవ ఎన్నిక



**బొమ్మనహాళ్ మన జనప్రగతి జూలై 08:–**అనంతపురం జిల్లాలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్)జనరల్ బాడీ సమావేశంలో కావలి కోట్రేష్‌ను జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా కావలి కోట్రేష్ మాట్లాడుతూ..నిరుద్యోగం, విద్య, వైద్యం,ఉపాధి వంటి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు కొనసాగిస్తామని తెలిపారు, అదేవిధంగా రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని,మెగా డీఎస్సీ అవకతవకలపై న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు, తనపై మరోసారి నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ,యువత, నిరుద్యోగులు విద్యార్థులు,ప్రజల సమస్యల పరిష్కారం కోసం మరింత చురుకుగా పోరాటాలు కొనసాగిస్తానని తెలిపారు.

## ఘనంగా వైయస్సార్ జన్మదిన వేడుకలు



**వీరబల్లి మన జనప్రగతి జూలై 08:–**దివంగత నేత ప్రజా నాయకుడు మాజీ ఆంధ్ర ప్రదేశ్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఉన్న వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అదేవిధంగా ముందుగా గుర్రప్ప గారి పల్లె పంచాయతీలో బెజవాడ అర్జునవాడ దగ్గర ఉన్న వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గాలివీటి విజయ భాస్కర్ రెడ్డి నివాసంలో నాయకులు కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రనాథ్ రెడ్డి, రాజంపేట నియోజకవర్గం వైఎస్ఆర్సిపి యువ నాయకులు మదన్ రెడ్డి,రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం ప్రధాన కార్యదర్శి వీర నాగిరెడ్డి, మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మణిరాజు, రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి మూడు నాగభూషణం, ఎంపీటీసీ పురుషోత్తం రెడ్డి, మండల రైతు విభాగం అధ్యక్షులు శ్రీరాములు రెడ్డి, జిల్లా రైతు విభాగం కార్యనిర్వాకులు సుబ్బరామరాజు, అన్నమయ్య జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు నరేష్ స్వామి, మాజీ సర్పంచులు,అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానాయకుడు వైఎస్సార్

### - వైఎస్సార్ ఆర్టీసీ యూనియన్ గౌరవాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జూలై 08:–**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,కీర్తిశేషులు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను పులివెందుల పట్టణంలోని ఆర్టీసీ డిపో నందు వైయస్సార్ ఆర్టీసీ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీసీ యూనియన్ గౌరవ అధ్యక్షులు వై.ఎస్. మధుసూదన్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప హాజరయ్యారు.వారు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి,డిపో ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా యూనియన్ కోసం విశేష సేవలందించిన పలువురు నాయకులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ,వైఎస్సార్ ఐదేళ్ల పాలన రాష్ట్ర చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదని కొనియాడారు.ఏ ఆపదలో ఉన్న వ్యక్తికైనా ప్రభుత్వ సహాయం అందేలా వైఎస్సార్ పాలన సాగించారని ఉచిత విద్యుత్,రైతు రుణమాఫీ మరియు 'జలయజ్ఞం' పేరుతో వేలాది ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టిన ఘనత వైఎస్సార్ కే దక్కుతుందన్నారు.పేద,మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత చదువులు డబ్బు లేక ఆగిపోకూడదనే ఉద్దేశంతో ఈ విప్లవాత్మక పథకాన్ని తెచ్చారని అన్నారు.సరైన వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్న పేదల కోసం 'ఆరోగ్యశ్రీ'ని ప్రవేశపెట్టి,108 మరియు 104 వాహనాల ద్వారా గ్రామ గ్రామానికీ ఉచిత వైద్య సౌకర్యాన్ని చేర్చారని నేటికీ ప్రజలు వైఎస్సార్‌ను గుండెల్లో పెట్టుకుని కొనియాడుతున్నారంటే, ఆయన అందించిన ప్రజా సంక్షేమ పాలనే దానికి నిదర్శనమని నాయకులు పేర్కొన్నారు.ఈ వేడుకల్లో వైయస్సార్ ఆర్టీసీ యూనియన్ సిసిఎస్ డెలిగేట్ రామాంజనేయులు, పులివెందుల డిపో కార్యదర్శి రమేష్,కోశాధికారి బి.మధు, సహాయ కార్యదర్శి ఆర్.ఎస్. వాసులు,మహిళా నాయకురాళ్లు సుమతి, సునంద మరియు యూనియన్ నాయకులు డి.వి.రత్నం,అమరేంద్రుడు, కే.ఆర్. మోహన్,అమర్నాథ్ రెడ్డి, నాగేంద్రప్రసాద్, శ్రీరాములు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్ధంతి వేళ మానవ సేవకు పెద్దపీట..!

- మునీంద్ర కుమార్ రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా అన్నదానం
- వృద్ధుల సేవే గొప్ప పుణ్యకార్యమన్న తులసి రెడ్డి



**వేముల మన జనప్రగతి జూలై 08:–**మరణించిన వారి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శమని, మానవ సేవకే అత్యున్నత స్థానం ఇవ్వాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. వేముల మండలంలోని నల్లచెరువుపల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ మునీంద్ర కుమార్ రెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు బుధవారం వేంపల్లి రాజీవ్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధ శరణాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తులసి రెడ్డి మాట్లాడారు.మానవసేవయే మాధవసేవ అని, పరుల సేవే పరమాత్ముని సేవ అని పేర్కొంటూ ప్రార్థించే పెదాల కంటే సేవ చేసే చేతులే గొప్పవని అన్నారు.ముఖ్యంగా అనాథలు, వృద్ధులకు సేవ చేయడం అత్యున్నత మానవతా ధర్మమని పేర్కొన్నారు.వేంపల్లి రాజీవ్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధాశ్రమాన్ని నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య గత మూడు దశాబ్దాలుగా ప్రభుత్వ సహకారం లేకుండానే దాతల అండతో విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఆశ్రమ నిర్వహణకు మరింత మంది దాతలు ముందుకు వచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.అన్నదానం మహాదానమని, అన్నం పరబ్రహ్మ స్వరూపమని పేర్కొన్న తులసి రెడ్డి, స్వర్గీయ మునీంద్ర కుమార్ రెడ్డి సంస్మరణార్థం ఆయన కుటుంబ సభ్యులు చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ పుణ్యకార్యం ద్వారా మునీంద్ర కుమార్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు వెంకటసుబ్బయ్య, మునీంద్ర కుమార్ రెడ్డి తల్లిదండ్రులు రామమునిరెడ్డి, సుశీలమ్మ, చెల్లెలు మునికుమారి కృష్ణవేణి, బావ చిన్నరెడ్డి గంగాధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం,సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి,ఐచర్ రమణ,చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

### - పిల్లలకు అందుతున్న పోషకాహారం, భవనాల మరమ్మతులు, మౌలిక వసతులను పరిశీలించి పలు సూచనలు.

**అన్నమయ్య జిల్లా మన జనప్రగతి జూలై 08:–** అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న సేవలు, పోషకాహారం, భవనాల నిర్వహణ, మరమ్మతు పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పిల్లలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు అన్ని కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం ఇరికిపెంట గ్రామ పంచాయతీ పరిధిలోని ఒడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండలంలో మొత్తం ఎనిమిది పనులు మంజూరు కాగా, ఆరు పనులు పూర్తయ్యాయని, మరో పని రెండు రోజుల్లో, ఇంకొకటి ఇరవై రోజుల్లో పూర్తవుతాయని ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. మిగిలిన పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అంగన్‌వాడీ కార్యకర్తతో మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అందిస్తున్న టి హెచ్ ఆర్ ( టేక్ హోమ్ రేషన్) రేషన్ పంపిణీపై ఆరా తీశారు. 95 శాతం పంపిణీ పూర్తైందని, మిగిలిన పంపిణీ కూడా ఈ రోజు పూర్తి చేస్తామని కార్యకర్త తెలిపారు. గుడ్ల పంపిణీ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం క్రమం తప్పకుండా జరుగుతోందని వివరించారు.చిన్నారులకు అందించే పోషకాహారం నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.చిన్నారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరుగుదొడ్లు, సురక్షిత తాగునీటి సౌకర్యం, ఇతర మౌలిక వసతులను వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పనుల్లో సహాయ ఇంజనీర్‌తో సమన్వయం చేసుకుని వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణంలో సేవలు అందించాలని, భవనాల నిర్వహణ, పోషకాహార పంపిణీ, హాజరు నమోదు, పరిశుభ్రత తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి చిన్నారికి మెరుగైన సేవలు అందేలా అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాజేశ్వరి, సూపర్వైజర్ హరిత, ఐసీడీఎస్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వైయస్సార్ విగ్రహానికి ఘన నివాళులు

### - జోహార్ వైయస్ఆర్ జోహార్ వైయస్ఆర్ అంటు కేక్ కట్టింగ్



**బొమ్మనహాళ్ మన జనప్రగతి జూలై 08:–**మండల పరిధిలోని గోవిందవాడ ఉద్దేహాల్ గొనేహాల్ బొమ్మనహాల్ హోన్నూర్ శ్రీధరఘట్ట సింగేపల్లి నేమకల్లు ఎలంజి దేవగిరి ఉంతకల్లు లింగదహాల్ తదితర గ్రామాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రామాంజినేయులు,వైస్ ఎంపీపీ రమేష్,మండల సీనియర్ నాయకులు అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు యువ నాయకులు అభిమాన కార్యకర్తలు పెద్ద ఎత్తున కలిసి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేస్తూ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు,పుట్టిన రోజు సందర్భంగా పలు గ్రామంలో ఉన్న డాక్టర్ వైయస్సార్ విగ్రహనికి, పూలమాలలు వేసి నివాళులర్పించారు,పుట్టిన వేడుకలు ఈ సందర్భంగా మండల కన్వీనర్ అర్,రామాంజినేయులు మాట్లాడుతూ..వైయస్సార్, అంటే, పేదల పక్షపాతి బడుగు–బలహీన వర్గాలకు సంక్షేమ ప్రదాత, అందులో భాగంగా ఉచిత విద్యుత్ ఫీజు రియిశీబర్స్ మెంట్,ఆరోగ్యశ్రీ, 108,జలయజ్ఞం వంటి ఎన్నో సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజలకు అందించి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడని కొనియాడుతూ వైయస్ కు జోహార్లు తెలియజేస్తూ వేడుకలు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వైస్ ఎంపీపీ,మండల సీనియర్ నాయకులు,వివిధ గ్రామ మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు, వైఎస్ఆర్ సీపీ నాయకులు,వార్డు మెంబర్లు,కార్యకర్తలు,యువకులు అభిమాను కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రైతులకు తీపి కబురు.. కందూరు వంక ఆనకట్ట పునర్నిర్మాణానికి రూ.25 లక్షల సీఎస్ఆర్ నిధులు



**అన్నమయ్య జిల్లా, మన జనప్రగతి జూలై 08 :–** సోమల మండలం కందూరు వంక డైవర్షన్ ఆనకట్ట పునర్నిర్మాణానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ. 25 లక్షలు మంజూరు చేశారు. పనులకు పరిపాలనా అనుమతులు పూర్తయ్యాయని, వెంటనే నిర్మాణం ప్రారంభించి వర్షాలు రాకముందే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఆనకట్ట పూర్తయితే రాయకుట్టు పెద్ద చెరువు సహా ఐదు చెరువులకు నీటి సరఫరా పునరుద్ధరించబడుతుంది. దీంతో 148.95 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుబాటులోకి వచ్చి రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన కాల్వలను కూడా ఈ ఆనకట్టతో అనుసంధానం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## రూ.25 లక్షల సీఎస్ఆర్ నిధులతో కందూరు వంక ఆనకట్ట పునర్నిర్మాణం



**అన్నమయ్య జిల్లా, మన జనప్రగతి జూలై 08:–** సోమల మండలం కందూరు వంక డైవర్షన్ ఆనకట్ట పునర్నిర్మాణానికి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సీఎస్ఆర్ నిధుల నుంచి రూ. 25 లక్షలు మంజూరు చేశారు. పనులను వెంటనే ప్రారంభించి, వర్షాలు రాకముందే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఆనకట్ట పూర్తయితే ఐదు చెరువులకు నీటి సరఫరా పునరుద్ధరించబడటంతో 148.95 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుబాటులోకి రానుంది. ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన కాల్వలను కూడా ఈ ఆనకట్టతో అనుసంధానం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నిర్ణయంతో స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కుల వృత్తిదారులకు ఆధునిక పరికరాలు అందజేస్తున్నాం: మంత్రులు



**అమరావతి, మన జనప్రగతి జూలై 08:–** కుల వృత్తిదారులకు శాశ్వత ఉపాధి, ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో ఆధునిక పరికరాలు అందజేస్తున్నామని మంత్రులు డోలా బాలవీరాంజనేయ స్వామి, సవిత తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో లిడ్ క్యాప్ లెదర్ షోరూమ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా చర్మకారుల అభివృద్ధికి మార్కాపురం జిల్లా యడవల్లి, కృష్ణాజిల్లా జి.కొండూరులో లెదర్ తయారీ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయ ఉద్యోగులకు లెదర్ ఉత్పత్తులను 10 శాతం తగ్గింపు ధరపై అందుబాటులో ఉంచామని చెప్పారు. అనంతరం మంత్రులు లెదర్ ఉత్పత్తులను కొనుగోలు చేశారు.

## రాజధాని రైతుల సమస్యల పరిష్కారంపై ఫోకస్

- జేఏసీ ప్రతినిధులతో మంత్రి నారాయణ సమావేశం.
- పలు సమస్యల పరిష్కారానికి హామీ..: సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు



**అమరావతి మన జనప్రగతి జూలై 08:–** రాజధాని అమరావతి రైతుల సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో మంత్రి నారాయణ బుధవారం అమరావతి రైతు జేఏసీ ప్రతినిధులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. సమావేశంలో సీఆర్డీఏ కమిషనర్ విజయరామరాజు, అదనపు కమిషనర్లు, సంబంధిత అధికారులు, 20 మందికి పైగా రైతు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.రాజధాని గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారమే ప్రధాన అజెండాగా సమావేశం జరిగింది. గ్రామ కంఠం సమస్యలు, ఎఫ్ఎస్ఐ (ఖీూ×) పెంపు, రైతులకు కేటాయించిన ప్లాట్ల రిజిస్ట్రేషన్లు, గ్రామాల్లో చెత్త డంపింగ్ నివారణ, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, గ్రామాలకు రోడ్ల కనెక్టివిటీ మెరుగుదల తదితర అంశాలను జేఏసీ ప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ప్రతి అంశంపై అధికారులు, రైతు ప్రతినిధులతో మంత్రి సమగ్రంగా చర్చించారు. సమస్యల పరిష్కారానికి దశలవారీగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది.సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై రైతు జేఏసీ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# పెన్నహోబిలం ఉద్భవ లక్ష్మీదేవి ఆలయంలో చోరీ

- హుండీ నగదు అపహరణ
- సీసీ కెమెరాలు, డీవీఆర్ ధ్వంసం చేసి తీసుకెళ్లిన దుండగులు



**ఉరవకొండ, మన జనప్రగతి జూలై08:** అనంతపురం జిల్లా ఉరవకొండ మండలం పెన్నహోబిలం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి చెందిన ఉప ఆలయం శ్రీ ఉద్భవ లక్ష్మీదేవి అమ్మవారి ఆలయంలో సోమవారం రాత్రి దొంగతనం చోటుచేసుకుంది. మంగళవారం తెల్లవారుజామున ఆలయ అర్చకుడు మయూరం బాలాజీ నిత్యపూజల కోసం ఆలయానికి చేరుకోగా, ప్రధాన ద్వారానికి ఉన్న బీగం పగులగొట్టబడినట్లు గుర్తించారు. అనంతరం ఆలయంలో పరిశీలించగా, గుర్తుతెలియని దుండగులు హుండీ తాళం పగులగొట్టి అందులో ఉన్న నగదును అపహరించినట్లు తెలిసింది. అలాగే ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, డీవీఆర్‌ను ధ్వంసం చేసి తీసుకెళ్లినట్లు అధికారులు వెల్లడించారు. దేవస్థానానికి చెందిన విలువైన ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు ముందస్తుగా బ్యాంకు లాకర్లలో భద్రపరిచినందున వాటికి ఎటువంటి నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. ఇటీవలే హుండీ లెక్కింపు నిర్వహించినందున, అందులో సుమారు రూ.500 నుంచి రూ.600 వరకు మాత్రమే నగదు ఉండవచ్చని అంచనా వేశారు. ఆలయంలో ఉన్న బంగారు తాళిబొట్టును కూడా దుండగులు తీసుకెళ్లలేదని పేర్కొన్నారు. ఈ ఘటనపై దేవస్థానం కార్యనిర్వాహణాధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు, క్లూస్ టీం సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలనలు నిర్వహించారు. అయితే ఇప్పటివరకు ఎలాంటి వేలిముద్రలు లేదా ఇతర ఆనవాళ్లు లభించలేదని తెలిపారు. దేవస్థానం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో దాని ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఈ ఘటనకు పాల్పడి ఉండవచ్చనే అనుమానాన్ని దేవస్థానం అధికారులు వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# బొమ్మనహాల్ కేజీబీవీ పాఠశాలకు ఒక లక్ష విరాళం

- వాటర్ సంప్ నిర్మాణానికి భూమిపూజ
- అభినందించిన ఎంఈఓలు, ప్రిన్సిపాల్



**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 08:-** మండల కేంద్రంలోని స్తానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో విద్యార్థినులకు మెరుగైన తాగునీటి సౌకర్యాలు కల్పించేందుకు గ్రామ స్తానిక వాసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి హరికృష్ణ, ఆయన సతీమణి అనితతో పాటు వారి కుటుంబ సభ్యులు కలిసి రూ.1,00,000 విరాళం అందించి తమ సేవాభావాన్నిచాటుకున్నారు ఈ సందర్భంగా పాఠశాలలో వాటర్ సంప్ నిర్మాణం కోసం ఈ విరాళాన్ని గ్రామ పెద్ద స్కూల్ కమిటీ దాత పయ్యావుల అనీల్ కు ఆన్‌లైన్ ద్వారా అందజేశారు, అదేవిధంగా పాఠశాల ఆవరణలో వాటర్ సంప్ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ నిర్మాణం పూర్తయిన అనంతరం విద్యార్థినులకు పరిశుభ్రమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో పాటు పాఠశాలలో మౌలిక వసతులు మరింత మెరుగుపడనున్నాయని పాఠశాల యాజమాన్యం తెలిపింది,ఈ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారులు వీరన్న,మల్లికార్జున, ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు,స్కూల్ కమిటీ సభ్యులు, విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థినులు అందరూ కలిసి దాతల సేవా దృక్పథాన్ని గుర్తించి హరికృష్ణ సతీమణి అనిత కుటుంబ సభ్యులను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఈ సందర్భంగా హరికృష్ణ,అనిత మాట్లాడుతూ..ప్రభుత్వపాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు,ఇంకాను భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు కొనసాగిస్తామని తెలిపారు,దాతల సహకారంతో చేపట్టనున్న వాటర్ సంప్ నిర్మాణం విద్యార్థినుల ఆరోగ్యం,పరిశుభ్రతకు దోహద పడుతుందని,ఎంఈవో లు మల్లికార్జున,వీరన్న,కళాశాల ప్రిన్సిపల్ కమలమ్మ,తెలిపారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలే వైసిపి లక్ష్యం

- 77వ జయంతి వేడుకల్లో వైసిపి నేత అన్నా.



**మార్కాపురం మన జనప్రగతి జూలై 08:-** ఉమ్మడి రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలచిపోయిన ధన్యజీవి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆ మహనీయుని ఆశయాలే లక్ష్యంగా వైసిపి పార్టీ ముందుకు వెళ్తుందని నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. వైసిపి ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి కార్యక్రమం బుధవారం పట్టణంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానుల కోలాహలం మధ్య జరిగింది.ఈ సందర్భంగా అన్నా ఆధ్వర్యంలో పాత బస్టాండ్,తూర్పు బజార్ ల లోని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం భారీ కేక్ ను కట్ చేసిన ఆయన పార్టీ నాయకులు,కార్యకర్తలకు మిఠాయిలు తినిపించారు.ఈ సందర్భంగా అన్న రాంబాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల ఎన్డీఏ కూటమి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరగడంతో సామాన్య ప్రజలు అనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.తాము అధికారంలోకి వస్తే జగన్ ప్రభుత్వం కన్నా ఎక్కువగా సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారని విమర్శించారు.సూపర్ సిక్స్ పథకాలకు తూట్లు పొడిచారని, ప్రజలను నిత్యం మోసం చేయడం ముఖ్యమంత్రికి వెన్నతో పెట్టిన విద్య అని ఆయన అన్నారు.వచ్చే ఎన్నికల్లో జగన్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని నియోజక వర్గ వైసిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి స్టేట్ సెక్రెటరీ డాక్టర్ మీర్జా షశీషిర్ ఆలీబెగ్, ఆ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వెన్నా హనమారెడ్డి, బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాల మురళి క్రిష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోలమారు శ్రీనివాస రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు ఎస్ కె. సలీమ్, మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచి రెడ్డి, నియోజక వర్గ పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు బొగ్గరపు శేషయ్య, పార్టీ పట్టణ పరిశీలకులు బట్టగిరి తిరుపతి రెడ్డి, పార్టీ బిసి సెల్ సెక్రెటరీ దొంతా నాగరాజు గౌడ్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కంది ప్రమీలా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ 77వ జయంతి సందర్భంగా వజ్రకరూరులో ఘన నివాళి



**వజ్రకరూరు మన జనప్రగతి జులై 08:-** ఉరవకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర పీఏసీ సభ్యుడు వై. విశ్వేశ్వర్ రెడ్డి, విద్యార్థి విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు వజ్రకరూరు మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి.ఈ సందర్భంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు.కార్యక్రమానికి మండల అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఎంపీపీ దేవి భాయ్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు డి. సురేష్, మండల ఉపాధ్యక్షుడు ఉస్మాన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బోయ సుశీలమ్మ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల జగదీష్, వజ్రకరూరు టౌన్ అధ్యక్షుడు రవికాంత్ రెడ్డి, బీఎల్ఏ మండల ఇన్‌చార్జి అభి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్యాపిలి కిష్ట, బీమా వీరభద్ర గౌడ్, శ్యామ్, రాకెట్ల బాబు, నెట్టికల్లు సాయపురం నరసింహులు, గోబ్ర్యా నాయక్, ఎద్దాటి రమేష్, కె. వెంకటేష్, రఘుపతి, ఆవుల సందీప్, ప్యాపిలి వీర నాగార్జున, రాములు నాయక్, వెంకటేష్ నాయక్, ఎస్. కిష్టప్ప, జి. హరి, తిమ్మారెడ్డి, కె. పరమేష్, రాజారెడ్డి, చంద్ర, ధర్మపురి అనంత కుమార్, వెంకటేష్, విజయ్, ముత్యాలు, శీనా నాయక్, సికిందర్, రాకెట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్యక్షుడు మాలపాటి శ్రీనివాసులకు ఘన సన్మానం



**ఉరవకొండ, మన జనప్రగతి జూలై 08:-** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) ఉరవకొండ నియోజకవర్గ గౌరవ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన మాలపాటి శ్రీనివాసులను ఉరవకొండ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాలపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని, పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘ బలోపేతానికి మూలమని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే వృత్తిపరమైన సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జెమిని రామాంజనేయులు, జమీల్ బాషా, సాయి కృష్ణ, ఉమాపతి సుధాకర్ తదితరులు పాల్గొని మాలపాటి శ్రీనివాసులకు శుభాకాంక్షలు తెలిపారు.

# వైఎస్సార్ ఆశయాలే ప్రజాసేవకు మార్గదర్శకం

- వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి, జడ్పీటీసీ కోకటం వెంకట బైపిరెడ్డి
- వేములలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా



**వేముల మన జనప్రగతి జూలై 08:-** వైఎస్సార్ ఆశయాలే ప్రజాసేవకు నిజమైన మార్గదర్శకమని, పేదల సంక్షేమం కోసం ఆయన చూపిన దారిలోనే ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని వేముల మండల వైకాపా కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి, జడ్పీటీసీ కోకటం వెంకట బైపిరెడ్డి, ఎంపీపీ భర్త చల్లా వెంకట్ నారాయణ, మాజీ పిసిబి మరక శివకృష్ణారెడ్డిలు పేర్కొన్నారు.బుధవారం ఉదయం వేములలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను వారు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ కేక్ కట్ చేసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అందులో భాగంగా నాగేళ్ల సాంబశివరెడ్డి మాట్లాడుతూ..దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన మహానేత అని కొనియాడారు.2004లో రైతులకు ఉచిత విద్యుత్, జలయజ్ఞం, 2007లో ఆరోగ్యశ్రీ అమలు అవ్వగా 2008వ సంవత్సరం లో ఆ పథకానికి అనుసంధానం చేస్తూ 108, 104 అత్యవసర ఆరోగ్య సేవలు ప్రారంభించడం జరిగిందన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్, పావలా వడ్డీ, ఇందిరమ్మ గృహాలు వంటి సంక్షేమ పథకాలతో కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. అయితే అదే సంక్షేమ బాటలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాలు, అమ్మ ఒడి, రైతు భరోసా, విద్యా దీవెన, వసతి దీవెన, ఆరోగ్యశ్రీ విస్తరణ వంటి పథకాల ద్వారా వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. అలాగే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడని తెలిపారు.కాబట్టి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం 2029 ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి పలు గ్రామాల్లో వైఎస్సార్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించి..వైఎస్సార్ ఆశయాలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీనాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పులివెందుల సరస్వతి విద్యామందిరంలో విద్యా సామగ్రి వితరణ

- దాత సూర్యనారాయణకు ఘన సన్మానం



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 08:-** స్థానిక శ్రీ సరస్వతి విద్యామందిరం హైస్కూల్‌లో విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.పాఠశాలలో నిర్వహించిన ఉదయకాల ప్రార్థన కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగాడి. రామచంద్రారెడ్డి, ఎస్.సూర్యనారాయణరెడ్డి హాజరయ్యారు. వారితో పాటు పాఠశాల సమితి సభ్యులు పి.అనిల్ కుమార్ రెడ్డి,ఎస్.రమణ రెడ్డి మరియు ప్రబంధకారి కమిటీ సభ్యులు ఎమ్.దినేష్,ఎస్.మారుతి వర్ధనాథ్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దాత సరిద్ది సూర్యనారాయణ పాఠశాల విద్యార్థులకు ఉపయోగపడేలా ఉచితంగా స్టడీ చైర్స్ మరియు రైటింగ్ ప్యాడ్‌లను అందజేశారు.విద్యార్థుల చదువుకు అండగా నిలుస్తూ ఆయన చేసిన ఈ వితరణను మరియు నిరంతర సేవల ను గుర్తిస్తూ పాఠశాల యాజమాన్యం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

## అమరావతి ఛాంపియన్షిప్-2026 పోస్టర్ ఆవిష్కరణ.

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్.




**చిత్తూరు మన జనప్రగతి జూలై 08:-** నేషనల్ స్పోర్ట్స్ డే (ఆగస్టు 29) పురస్కరించుకునిరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'అమరావతి ఛాంపియన్షిప్--2026' వాల్ పోస్టర్ పత్రికను బుధవారం జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడు చిత్తూరు జిల్లా లోని క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు ఈ అమరావతి ఛాంపియన్షిప్ ఒక గొప్ప వేదికని పేర్కొన్నారు. జూలై 15 నుండి ఆగస్టు 29 వరకు నియోజకవర్గ, జిల్లా, మరియు రాష్ట్ర స్థాయిలలో ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు.అండర్-17,అండర్-23 (బాలురు, బాలికలు) విభాగాల్లో మొత్తం 12 క్రీడాంశాలలో (ఆర్చరీ, అథ్లెటిక్స్,బ్యాడ్మింటన్,బాక్సింగ్, బాస్కెట్బాల్,చెస్,హాకీ,కబడ్డీ, ఖోఖో, వెయిట్ లిఫ్టింగ్,వాలీబాల్,యోగా) పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.జిల్లాలోని యువత, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఉదయ భాస్కర్,రవి,పి.డి,రఫిక్ అహ్మద్ రెజ్లింగ్ కోచ్. సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు రోడ్ల విస్తరణ పనులు ప్రారంభం.

- పనులను పరిశీలించిన కమిషనర్ నరసింహ ప్రసాద్, టిపిఓ నాగేంద్ర




**చిత్తూరు మన జనప్రగతి జూలై 08:-** నగరపాలక పరిధిలో కట్టమంచి వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను కమిషనర్ పి నరసింహ ప్రసాద్ బుధవారం పరిశీలించారు. కట్టమంచి నుంచి హై రోడ్ మీదుగా ఎమ్మెస్సార్ సర్కిల్ వరకు రహదారిని 80 అడుగుల మేర విస్తరించి, అభివృద్ధి చేయడానికి వీలుగా కట్టమంచి వద్ద రోడ్డు పక్కన ఉన్న స్థలాలను, భవన నిర్మాణాలను తొలగించే పనులు జరుగుతున్నాయి. పనులను జరుగుతున్న తీరును కమిషనర్ పరిశీలించి, నిర్దేశించిన ప్లాన్ ప్రకారం రోడ్డుకు అవసరమైన స్థలాన్ని గుర్తించి ఆ మేరకు భవనాలను, ఇతర నిర్మాణాలను తొలగించాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో టీపీవో నాగేంద్ర, ప్రణాళిక విభాగం అధికారులు పాల్గొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
09 - 07 - 2026

# కడప రిమ్స్ డెంటల్ కళాశాల హాస్టల్ మెస్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి



**కడప మన జనప్రగతి జులై 08:-**కడప రిమ్స్ వద్ద ఉన్న డెంటల్ కళాశాల హాస్టల్ విద్యార్థులు మంగళవారం రాత్రి సమయంలో దోసెలు తిని తిన్న ఆహారంలో నాణ్యత లేక 27 విద్యార్థునీలు ఫుడ్ పాయిజన్ కావడం జరిగింది.రిమ్స్ లో చికిత్స పొందుతున్న విద్యార్థి నీలను బుధవారం పరామర్శించిన వైస్సార్సీపీ కడప జిల్లా విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు పసుపులేటి సాయి దత్త, వైస్సార్సీపీ కమలాపురం నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు గుమ్మల సాయి కుమార్ రెడ్డి,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి.అనంతరం మాట్లాడుతూ డెంటల్ కళాశాల హాస్టల్ విద్యార్థులకు కేవలం ఆహారంలో నాణ్యత లేకున్నందుకే విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి కావడం జరిగిందని వారన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నుంచే వచ్చే నిధులను విద్యార్థులకు సక్రమంగా మెనూ ప్రకారం ఆహారం అందించకుండా ఇస్తాను రాజ్యాంగ పెడుతూ విద్యార్థులను ఇబ్బంది గురి చేస్తున్న మెస్ కాంట్రాక్టర్ పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు ,ఇతర రాష్ట్రాల నుండి విద్యను అభ్యసించేందుకు వచ్చిన విద్యార్థులను ఈ విధంగా తీవ్ర అవస్థలకు గురి చేస్తే విద్యార్థినిల ప్రాణాలతో చెలగాటం ఆడడమేనని వారన్నారు.విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారి పైన వెంటనే చర్యలు తీసుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు కడప వైస్సార్సీపీ విద్యార్థి విభాగం మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్,వైస్సార్సీపీ విద్యార్థి విభాగం నగర కార్యదర్శి విష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంక్షేమ వసతి గృహాన్ని మూసివేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

**- ఏ.ఐ.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల లవకుమార్**




**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి జులై 08:-**వీరబల్లి మండల పరిధిలో ఉండే బీసీ సంక్షేమ వసతి గృహాన్ని మూసివేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ ఏఐఎస్పి రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల లవ కుమార్ వీరబల్లి మండలం ఎంపీడీవో జవహర్ బాబు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1987వ సంవత్సరంలో ఏర్పాటుచేసిన ఈ వసతిగృహాన్ని అప్పటినుండి ఇప్పటివరకు దాదాపు వేలమంది విద్యార్థిని విద్యార్థులకు ఆసరాగా నిలవడం జరిగింది. విద్యను అభ్యసించే దానికి అవకాశం కల్పించింది. విద్యార్థులు లేరనే సాకుతో వసతి గృహాన్ని మూసివేసే ఆలోచనలను ఈ రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని వారు కోరారు. ఉన్నఫలంగా అధికారులు నిర్ణయాలు తీసుకోవడం వల్ల విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారు అవుతుందన్నారు. గతంలో వీరబల్లి మండలంలో సోషల్ వెల్ఫేర్ వసతి గృహం, మల్లి బీసీ సంక్షేమ వసతిగృహం ఉన్నాయి, వాటిని కూడా మూసి వేయడం జరిగింది. ఆ కోవలోనే ఇప్పుడు ప్రస్తుతం ఉన్న వసతి గృహాన్ని కూడా చేర్చాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పేద మధ్యతరగతి విద్యార్థులకు ఆసరాగా ఉన్న ఈ ఒక్క దాన్ని కూడా లేకుండా చేయాలని ఆలోచన మానుకోవాలన్నారు. నూతన అడ్మిషన్లకు అవకాశం కల్పించి కొత్త అప్లికేషన్లు తీసుకోవాలని విద్యార్థి సంఘంగా మేము డిమాండ్ చేస్తున్నాము.వీరబల్లి ప్రభుత్వ బీసీ సంక్షేమ వసతి గృహాన్ని మూసివేయాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ (ఏఐఎస్పి) తీవ్రంగా ఖండిస్తోంది. పేద, గ్రామీణ మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ఆశాకిరణంగా నిలిచిన ఈ వసతి గృహాన్ని మూసివేయడం విద్యార్థుల భవిష్యత్తుపై ప్రత్యక్ష దాడి చేయడమే అన్నారు.విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాల్సిన ప్రభుత్వం, ఉన్న వసతి గృహాలనే మూసివేయడం అత్యంత బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఈ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకొని, వసతి గృహాన్ని యథావిధిగా కొనసాగించడంతో పాటు అవసరమైన వసతులను కల్పించాలని మేము గట్టిగా డిమాండ్ చేస్తున్నాము.ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే, విద్యార్థులతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి ఏఐఎస్పి వెనుకాడదని స్పష్టం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిట్లూరు వెంకటరమణ పాల్గొన్నారు

# ఖరీఫ్ పంటల బీమాను సద్వినియోగం చేసుకోవాలి

- **గడువులోగా నమోదు పూర్తి చేసుకోవాలని రైతులకు సూచన**
- **మండల వ్యవసాయ అధికారి ఓబులేసు పిలుపు**



**వేముల మన జనప్రగతి జులై 08:-**ప్రస్తుత ఖరీఫ్2026 సీజన్‌లో సాగు చేస్తున్న రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై),వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం (ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్)ను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఓబులేసు కోరారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ మేరకు వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రకృతి వైపరీత్యాలు, అధిక వర్షాలు,అనావృష్టి, తుఫానులు వంటి అనుకోని పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పంటల బీమా పథకాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.అందువల్ల అర్హులైన ప్రతి రైతు నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా బీమా నమోదు చేసుకోవాలని సూచించారు.వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద అర్హులైన రైతులు జూలై 15లోపు నమోదు చేసుకోవాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద వరి పంటకు ఆగస్టు 15 వరకు, కంది, జొన్న, మినుము, ఉల్లి, పసుపు తదితర పంటలకు జూలై 31 వరకు నమోదు చేసుకునే అవకాశం ఉందని తెలిపారు.పంటల బీమా నమోదు వివరాలను క్షేత్రస్థాయిలో నిర్వహించే ఈ-పంట నమోదు ద్వారా ధ్రువీకరిస్తామని పేర్కొన్నారు. బీమా నమోదు కోసం ప్రతి రైతుకు ఫార్మర్ ఐడీ తప్పనిసరిగా ఉండాలని, ఫార్మర్ ఐడీ లేని రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం (ఆర్బీకే) లో వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు.రైతులు ఆధార్ కార్డు, ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతా, పట్టాదారు పాస్‌బుక్, పంట వివరాలతో సమీపంలోని సామాన్య సేవా కేంద్రం (సీఎస్‌సీ) లో బీమా నమోదు చేసుకోవాలని తెలిపారు.గడువు ముగిసేలోపు ప్రతి అర్హ రైతు పంటల బీమాలో నమోదు చేసుకుని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పొందాలని మండల వ్యవసాయ అధికారి ఓబులేసు విజ్ఞప్తి చేశారు.

# తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకొన్న మహానేత వైఎస్: నల్లేరు విశ్వనాథరెడ్డి



**పోరుమామిళ్ల మన జనప్రగతి జులై 08:-**వైఎస్ఆర్సీపి బద్వేల్ నియోజకవర్గం అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. పార్టీ కార్యాలయంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి వచ్చిన వందలాది మంది వైఎస్ఆర్సీపి కార్యకర్తలు, అభిమానులు, నాయకులు వెంటరాగా క్లబ్ ఎదురుగా వున్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పాలాభిషేకం చేసి గజమాలను అలంకరించడం జరిగింది. అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ... రాజశేఖర్ రెడ్డి జీవించివున్న కాలంలో ఆయనతో కలిసి తిరిగేవాడినని గుర్తు చేస్తూ ఆయన మార్గమే మాకు అనుసరణీయం, ఆదర్శం అన్నారు. వైఎస్ఆర్ తక్కువ కాలం ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని, ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. ఏ ముఖ్యమంత్రికీ లేని గుర్తింపు వైఎస్ఆర్ కు మాత్రమే ఉంది అన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన పథకాలు ఈనాటికి నిర్విరామంగా కొనసాగుతున్నాయని, ఎవరు ముఖ్యమంత్రిగా వచ్చినప్పటికీ, ఎవరెన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ కాన్సెప్ట్ మాత్రం వై ఎస్ రాజశేఖర్ రెడ్డిదే అన్నారు. ఆయన తనయుడు జగన్ మోహన్ రెడ్డి కూడా తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ముందుకుపోతున్నారన్నారు. జగన్ తమ్ముడు వై ఎస్ అవినాష్ రెడ్డి నాయకత్వంలో మేమంతా కడప జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో, 2029 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్సీపి జెండా ఎగురవేసే దిశగా ముందుకుపోతున్నాం అన్నారు.

# దివంగత వైఎస్ఆర్ లిజెండరీ లీడర్.

- **ఏపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి.**
- **వైఎస్ఆర్ ఘాట్ వద్ద వైఎస్ఆర్ కు ఘన నివాళులు.**



**వేంపల్లె మన జనప్రగతి జులై 08:-**విప్లవాత్మక సంక్షేమ పథకాలతో ప్రజారంజక పాలన అందించిన దివంగత మాజీ సిఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఒక లిజెండరీ లీడర్ అని ఏపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. బుధవారం ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మతో కలిసి దివంగత నేతకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం షర్మిలా రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కుటుంబం కోట్ల మంది ప్రజలు కలిగిన పెద్ద కుటుంబమని, వైఎస్ఆర్ చేసిన సంక్షేమ, అభివృద్ధి పనులను ఇప్పటికీ ప్రజలు తలుచుకుంటున్నారన్నారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసింది ఐదేళ్లు మాత్రమే, కానీ ఆ ఐదేళ్లలో అభివృద్ధి ప్రతి గడపకు చేరిందన్నారు. సిఎంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించే ఫైలుపై తొలి సంతకం చేసి రైతు పక్షపాతిగా నిలిచారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా పేద బిడ్డలు ఎంతో మంది డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారన్నారు. ఆరోగ్యశ్రీ ఎంతోమంది జీవితాలను నిలబెట్టిందన్నారు. వైఎస్ఆర్ కి మరణం లేదని, ప్రతి పేదల గుండెల్లో చిరస్థాయి నేతగా నిలిచే ఉన్నారన్నారు. వైఎస్ఆర్ ని స్మరించుకుంటున్న కోట్లాదిమంది తెలుగు ప్రజలకు రాజశేఖర్ రెడ్డి కుటుంబం తరుపున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర మత్తుమందులు ఇచ్చామనడం అసత్యం: శ్రీ హోలీ స్టిక్ వైద్యుల వివరణ




**కడప మన జనప్రగతి జులై 08:-**తేలుకాటు చికిత్సకు తమ ఆసుపత్రిలో చేరిన సింగనమల సుమన్ అనే రోగికి చికిత్సలో ప్రమాదకర మత్తుమందులు ఇచ్చామని అతను ఆరోపించడం, అసత్య ప్రచారం చేయడం తగదని శ్రీ హోలీ స్టిక్ హాస్పిటల్ సీఈవో శరత్ బాబు, వైద్యులు దిలీప్ కుమార్ రెడ్డి, ఇజ్రాయిల్ రామనాథన్, జయప్రకాష్, హరి, నవీద్ అహ్మద్, మోహన్ రావు పేర్కొన్నారు. ఈరోజు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో కడపలో 2017లో ఆసుపత్రిని ప్రారంభించామన్నారు.ఆసుపత్రిలో డాక్టర్లు, నర్సులు అర్హతా ప్రమాణాలు కలిగిన వారే పనిచేస్తు న్నారన్నారు. ఠాగూర్ సినిమాలో చూపించిన విధంగా ప్రజల నుంచి దోచుకోవడానికి తాము ఆసుపత్రిని ప్రారంభించలేదన్నారు.సుమన్ అనే వ్యక్తి తేలుకాటు చికిత్సకు ఐదవ తేదీ సాయంత్రం తమ ఆసుపత్రిలో చేరాహడన్నారు. ఒకరోజు ఐసీయూలో ఉన్నందుకు 15 వేలు బిల్లు చెల్లించడం జరిగిందన్నారు.లక్షలాది రూపాయలు తాము అతని దగ్గర నుంచి వసూలు చేశామని చెప్పడం సత్యదూరమన్నారు.అతను చేసిన అసత్య ఆరోపణలపై తాము వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అతనిపై ఫిర్యాదు కూడా చేశామన్నారు. కోర్టులో ప్రవేట్ కంప్లైంట్ కూడా దాఖలు చేస్తున్నామన్నారు.అతను చేసినడున్నారు. ఆరవ తేదీ మధ్యాహ్నం వరకు ఆసుపత్రులు చికిత్స తీసుకున్నా ఆరోపణలపై తాము ఎటువంటి విచారణకైనా సిద్ధమని వెల్లడించారు.

# ఘనంగా వైయస్సార్ 77వ జయంతి వేడుకలు



**లింగాల మన జనప్రగతి జూలై 08:-**మండల కేంద్రమైన లింగాలలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో లింగాల ఎంపీపీ ఏ రమాదేవి మాట్లాడుతూ పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ,, ఫీజు రియంబర్స్మెంట్, జలయజ్ఞం, పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇలా ఎన్నో పతకాలను పేదల అభివృద్ధి కోసం వైయస్ ఏర్పాటు చేశారన్నారు. నిరంతరం పేదల అభ్యున్నతి కోసం తపించే దివంగత నేత వైయస్ రాజశేఖర రెడ్డి మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు.ప్రతి గ్రామంలో వైకాపా పార్టీని బలోపేతం చేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. భవిష్యత్తులో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో వైకాపా జెండా రెపరెపలాడాలని ఆమె ఆకాంక్షించారు.ప్రస్తుతం జరుగుతున్న సర్ కార్యక్రమంలో ఓట్లు తొలగించే అవకాశం ఉంది కావున వైకాపా కార్యకర్తలు తమ ఓటు హక్కును తప్పనిసరిగా సరిచూసుకోవాలన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ సమీపంలోని వైయస్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేకు కట్ చేసి అభిమానులు అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయాలే ప్రజాసేవకు మార్గదర్శకం

- **లక్కిరెడ్డిపల్లెలో ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు**
- **వైఎస్సార్ విగ్రహాలకు నివాళులు..కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ**



**లక్కిరెడ్డిపల్లె మన జనప్రగతి జూలై 08:-**దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా లక్కిరెడ్డిపల్లె మండలంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.కస్తూరిరాజుగారిపల్లి చాగలగుట్టపల్లిలోని వైఎస్సార్ కాంస్య విగ్రహానికి అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు, లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక చారిత్రాత్మక పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలను అనుసరిస్తూ ప్రజాసేవ కొనసాగించాలని పిలుపునిచ్చారు.మండలంలోని దిన్నెపాడు, నరసింహారాజుగారిపల్లి, బెస్తపల్లి ఎస్సీ కాలనీ, పందిళ్లపల్లి, కొనంపేట తదితర గ్రామాల్లో కూడా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా మొబైల్ ఛార్జింగ్ స్టేషన్ ప్రారంభం



**పలమనేరు మన జనప్రగతి జూలై 08:-**పలమనేరు పట్టణంలోని టవర్ క్లాక్ సర్కిల్ వద్ద ఎమ్మెల్యే చేతుల మీదుగా మొబైల్ ఛార్జింగ్ స్టేషన్ బుధవారం ప్రారంభమైంది. పలమనేరు మండలం మొరం పంచాయతీకి చెందిన యంగ్ సైంటిస్ట్ పవన్ కుమార్ రూపొందించిన మొబైల్ చార్జింగ్ స్టేషన్ను ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రారంభించారు. స్థానికులతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం రూపొందించిన ఈ మొబైల్ ఛార్జింగ్ స్టేషన్తో ఒకే దఫా 9 మొబైల్ లను చార్జ్ చేసుకునేందుకు వీలుంటుందని ఎమ్మెల్యే తెలియజేశారు. ఇతర ప్రాంతాల నుంచి విచ్చేసి ప్రయాణికులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పట్టణంలోని ప్రధాన కూడళ్లలో వీటిని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు. యువత వినూత్న ఆలోచనలతో కొత్త ఆవిష్కరణల వైపు దృష్టి సారించాలని ఆ విషయంలో తన కొత్త రకాల ఆలోచనలతో పలమనేరు పేరును నిలబెడుతున్న యంగ్ సైంటిస్ట్ పవన్‌ను ఆయన అభినందించారు. టీడీపీ నాయకులు ఆర్వీ బాలాజీ, కుట్టీ, గిరిబాబు,ఖాజా, శ్రీధర్, మదన్, రూపేష్, బిఆర్సి కుమార్,రమేష్, శ్రీనివాసులు, భాస్కర్ యాదవ్, సురేష్, నదీమ్ ,వెంకటరమణ, గంగవరం నాయకులు సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, యుగంధర్, జనసేన నాయకులు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీఐ ప్రవేశాలకు జూలై 13 నుంచి ధ్రువపత్రాల పరిశీలన కౌన్సెలింగ్

**- చిత్తూరు ప్రభుత్వ ఐటీఐలో మూడు రోజుల పాటు నిర్వహణ**

**- ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచన**



**చిత్తూరు మన జనప్రగతి జూలై 08:-**చిత్తూరు జిల్లా ప్రభుత్వ పురుషుల పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లో 202627 విద్యా సంవత్సర ప్రవేశాల కోసం అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన కౌన్సెలింగ్‌ను జూలై 13, 14, 15 తేదీల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్, ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఆర్. రవీంద్ర రెడ్డి తెలిపారు.కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు జూలై 13న ఉదయం 10 గంటలకు చిత్తూరు ప్రభుత్వ ఐటీఐలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ధ్రువపత్రాల పరిశీలన కోసం అవసరమైన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు వాటి జిరాక్స్ ప్రతులను కూడా వెంట తీసుకురావాలని తెలిపారు.నిర్ణీత తేదీలు, సమయాలకు కౌన్సెలింగ్‌కు హాజరై ధ్రువపత్రాల పరిశీలన పూర్తి చేసుకుని ప్రవేశ ప్రక్రియను సజావుగా పూర్తి చేసుకోవాలని జిల్లా కన్వీనర్, ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఆర్. రవీంద్ర రెడ్డి అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
09 - 07 - 2026

## జూలై 14లోగా ఎస్ఐఆర్ మ్యాపింగ్ 100 శాతం పూర్తిచేయాలి

**- భాకరాపేట సచివాలయంలో ప్రక్రియను పరిశీలించిన డీఆర్వో మల్లికార్జునుడు..**

**- బీఎల్ఓలకు పలు సూచనలు**



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 08:**–మండలంలోని భాకరాపేట సచివాలయంలో బుధవారం ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను పరిశీలించిన డిఆర్వో మల్లికార్జునుడు, బీఎల్ఓలు జూలై 14లోగా ఓటర్ల మ్యాపింగ్, డిజిటలైజేషన్‌ను 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌కు సహాయంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎస్‌హెచ్‌జీ వీఓఏలను నియమించినట్లు తెలిపారు. డబుల్ ఎంట్రీలు, మరణించిన వారు, వలస వెళ్లిన వారి ఓట్లను తొలగించి మిగిలిన ఓటర్ల వివరాలను మ్యాపింగ్ చేసి గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఈ నెల 12న మరోసారి ఎస్ఐఆర్ పురోగతిని తనిఖీ చేసేందుకు వస్తానని, అప్పటిలోగా నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసేలా బీఎల్ఓలు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్తో పాటు బీఎల్ఓలు పాల్గొన్నారు.

## పాడి రైతులు పశుగ్రాసం పట్ల మెలకువలు కలిగి ఉండాలి

**- మండల పశు వైద్యాధికారి భాస్కర్.**



**వీరబల్లి మన జనప్రగతి జులై 08:**–మండలంలోని పాడి రైతులు తమ పాడి పశువులకు పశుగ్రాసం పెంపకం పట్ల అవగాహన కలిగి అలాగే మెలకువలు తెలిసి ఉండాలని మండల పశు వైద్యధికారి డాక్టర్ భాస్కర్ అన్నారు. బుధవారం ఆయన ఒడివీడు లోని రైతు సేవా కేంద్రంలో పసుగ్రాస వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతు సోదరులు తమ పాడి పశువులకు పెంచే పశుగ్రాసం పట్ల అవగాహన కలిగి అలాగే మెలుకువలు తెలిసి నప్పుడే పశు గ్రాసానికి కొరత లేకుండా ఉంటుందని అన్నారు.రైతులు ముఖ్యంగా గడ్డి, జొన్న, మొక్కజొన్న విత్తనాలు కొరత లేకుండా తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం వద్ద సబ్సిడీలో పొంది విత్తుకోవాలన్నారు. అలాగే రైతులు ఏలినో కరువు లొ పాటించవలసిన జాగ్రత్తలు గురించి తెలిపారు.అనంతరం ఆయన రైతులకు సబ్సిడీలో గడ్డి,జొన్న, మొక్కజొన్న విత్తనాలను పంపిణీ చేశారు, ఏహెచ్ ఏ లు ప్రవిత, నాగేంద్ర మరియు 15 మంది రైతులు పాల్గొన్నారు.

## వైఎస్‌కు ఘన నివాళి..

**- జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వైఎస్సార్‌సీపీ నేతలు**



**కడప మన జనప్రగతి జూలై 08:**–మహానేత,దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బుధవారం కడప నగరంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ సర్కిల్‌లో ఉన్న ఆయన విగ్రహానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజద్ భాషా, పార్టీ సీఈసీ సభ్యుడు కే. సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ పాక సురేష్ బాబు, మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల సంక్షేమాన్నే పరమావధిగా తీసుకుని పాలన సాగించిన మహానేత అని కొనియాడారు. రైతులు, విద్యార్థులు, మహిళలు, పేదల సంక్షేమం కోసం ఆయన అమలు చేసిన పథకాలు చిరస్మరణీయమని, ప్రజల గుండెల్లో ఆయనకు శాశ్వత స్థానం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నాయకురాళ్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేతకు ఘన నివాళులర్పించారు.

## స్వచ్ఛతే సేవతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం




**చిట్వేలి మన జనప్రగతి జూలై 08:**–పరిశుభ్రమైన గ్రామాలే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అని చిట్వేలి మండల అభివృద్ధి అధికారి కే శ్రీనివాసులు అన్నారు. చిట్వేలి మండల కేంద్రంలో బుధవారం "స్వచ్ఛ పథం శుభ్రమైన గ్రామం, ఆరోగ్యమైన ప్రజలు", "మన గ్రామం మన బాధ్యత", "శుభ్రతే సేవ శుభ్రతే స్వస్థత" కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామంలో ప్రధాన వీధులు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను, వీధులను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా దోమల వ్యాప్తి, అంటు వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని, స్వచ్ఛత కోసం ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు మాదాసు నరసింహ, టీడీపీ నాయకుడు బొంతల నాగేశ్వరరావు, జనసేన యువ నాయకులు మద్దూరి మన్మధ డిప్యూటీ ఎంపీడీవో నస్రిన్ బేగం, చిట్వేలి గ్రామపంచాయతీ అధికారి రమణయ్య పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పంచాయతీ సిబ్బంది, అధికారులు, గ్రామ ప్రజలు, యువకులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై పరిసరాలను శుభ్రపరిచారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, పచ్చదనంతో తీర్చిదిద్దేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని పాల్గొన్న నాయకులు, అధికారులు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది.

## స్వచ్ఛ పథంలో చెన్నూరులో విస్తృత పారిశుధ్య కార్యక్రమం

**పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన డీఎల్పీఓ విజయభాస్కర్,ఎంపీడీవో బి.కిరణ్ మోహన్‌రావు**



**చెన్నూరు మన జనప్రగతి జూలై 08:**–చెన్నూరు మండలంలోని చెన్నూరు గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా బుధవారం విస్తృత పారిశుధ్య కార్యక్రమం నిర్వహించారు. డీఎల్పీఓ విజయభాస్కర్, ఎంపీడీవో బి. కిరణ్ మోహన్‌రావు, పంచాయతీ అభివృద్ధి అధికారి జగదీష్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో రెడ్డివారి వీధి, బాలికల ఉన్నత పాఠశాల పరిసరాలు, హిందూ స్మశానవాటిక ప్రాంతాల్లో రహదారుల ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు, చెత్త దిబ్బలను పారిశుద్ధ్య సిబ్బంది తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచడంతో పాటు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త సేకరణ వ్యవస్థను వినియోగించాలని సూచించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బందికి గ్రామస్థులు సహకరించాలని కోరారు. అదేవిధంగా చెన్నూరు మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో కూడా స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి, రహదారుల వెంట పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు, చెత్త దిబ్బలను తొలగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతను నిరంతరం కొనసాగించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు.

## సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వైఎస్సార్, ద్వారంపూడి జన్మదిన సేవా కార్యక్రమాలు

**• రక్తదాన శిబిరం ప్రతిభావంతులైన విద్యార్థులకు సన్మానం**



**కాకినాడ మన జనప్రగతి జూలై 08:**–మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి జన్మదినోత్సవాలను పురస్కరించుకుని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కాకినాడలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని వివిధ నియోజకవర్గాల నుంచి సంఘ సభ్యులు, ప్రతిభ కనబర్చిన విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 95 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం విద్యా రంగంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంక్షేమ సంఘం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. విద్యార్థులను సత్కరించడం వారికి మరింత ప్రోత్సాహాన్నిస్తుందని, సంఘానికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. సంఘం అధ్యక్షుడు నల్లమిల్లి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ పేదలకు అవసరమైన సమయంలో రక్తం అందుబాటులో ఉండేలా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సత్తి సుబ్బారెడ్డి, సత్తి వీర్రెడ్డి, ద్వారంపూడి వీరభద్రారెడ్డి, కర్రి చినబాబు, డాక్టర్ వాడ్రేవు రవి, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ వి.ఎన్.వి. సతీష్, కె.పి. రెడ్డి, కొవ్వూరి మునిరెడ్డి, మేడపాటి ధర్మారెడ్డి, నల్లమిల్లి శృతి రెడ్డి, ద్వారంపూడి శ్రీనివాసరెడ్డి, తాడి ఆదిరెడ్డి, నల్లమిల్లి మాచారెడ్డి, కర్రి సూర్యనారాయణ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

**- రామిరెడ్డి సుదర్శన్ రెడ్డి 2 వీల్ చైర్స్ పంపిణీ**




**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 08:**–డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రి(మెడికల్ కాలేజ్)లో రామిరెడ్డి రామిరెడ్డి జ్ఞాపకార్థం తనయుడు రామిరెడ్డి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో 2 వీల్ చైర్స్ వాహనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల కన్వీనర్ దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,పులివెందుల టౌన్ మునిసిపల్ మాజీ. ఛైర్మెన్ వరప్రసాద్ ,పులివెందుల పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి,కడప జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరయ్య,సింహాద్రిపురం మండలం ప్రధాన కార్యదర్శి హృషీ కేశవ రెడ్డి ,ఓ రసూల్, మాజీ. మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ చిన్నప్ప,చెన్నకేశవ,గంగరాజు,ప్రభుత్వ ఆసుపత్రి(మెడికల్ కాలేజ్)డాక్టర్లు,డిప్యూటీ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్‌కు జగన్,షర్మిల, కుటుంబ సభ్యుల ఘన నివాళి

**- మిస్ యు నాన్న అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసిన జగన్.**



**వేంపల్లె మన జనప్రగతి జులై 08:**–దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కు కుటుంబ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. వైయస్సార్ 77వ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని మాజీ సీఎం వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి, ఆయన తల్లి వైయస్ విజయమ్మ, కుమార్తె రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల బుధవారం ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాటుకు వేరు వేరు గా వెళ్లి ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ఉదయాన్నే పులివెందుల నుంచి రోడ్డు మార్గం గుండా ఇడుపులపాయకు వచ్చిన జగన్ నేరుగా తన తల్లి విజయమ్మ, భార్య భారతి, పినతండ్రి వైయస్ సుధీకర్ రెడ్డి, ఎంపీ అవినాష్ రెడ్డి తో కలిసి వైఎస్ఆర్ ఘాటును సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయమ్మ జగన్ను దగ్గరకు తీసుకొని ముద్దాడి తన పుత్రవాత్సల్యాన్ని ప్రదర్శించింది. అనంతరం జగన్ అక్కడే ఉన్న తన తండ్రి వైఎస్ఆర్ విగ్రహానికి ఎంపీ, ఎమ్మెల్సీలతో కలిసి వెళ్లి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అక్కడ నేతలు, కార్యకర్తలతో కలిసి మాట్లాడి బయటకు వెళ్లిపోయారు. తర్వాత పీసీసీ అధ్యక్షురాలు షర్మిల తన తల్లి విజయమ్మతో వైఎస్ఆర్ ఘాట్ను సందర్శించి నివాళులర్పించారు. కుమారుడు రాజారెడ్డి కుమార్తె అంజలి, కోడలు ప్రియా తో కలిసి ఆమె వైఎస్ఆర్ ఘాట్ లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని వైయస్సార్ గత స్మృతులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ నరేష్ బాబు వైయస్సార్ పేద ప్రజలకు చేసిన సేవలను ప్రస్తుతించారు. ఈ సందర్భంగా విజయమ్మ షర్మిలాను దగ్గరకు తీసుకుని ముద్దాడి ఆమెపై తనకున్న ప్రేమను వ్యక్తపరిచింది. అనంతరం షర్మిల విజయమ్మలు అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పేదలకు కార్యకర్తలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీలు అయోధ్య రామిరెడ్డి, గురుమూర్తి, ఆలూరు రాజంపేట బద్వేలు ఎమ్మెల్యేలు విరూపాక్షి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి డాక్టర్ సుధా ఎమ్మెల్సీలు బీసీ గోవిందరెడ్డి రమేష్ యాదవ్ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి కొరముట్ల శ్రీనివాసులు, రవీంద్రనాథ్ రెడ్డి, ఉషశ్రీ చరణ్, అంజద్ భాష, రఘురాంరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి కడప మాజీ మేయర్ సురేష్ బాబు,మాజీ డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, కమలాపురం వైకాపా ఇన్చార్జి నరేన్ రామాంజనేయరెడ్డి, వైకాపా జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్ రెడ్డి ఇంకా పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. మీరే నా స్ఫూర్తి మీ ఆశీస్సులే నా ధైర్యం మిస్ యు నాన్న అని మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన తండ్రి వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకుని ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్లో నివాళులర్పించిన తర్వాత జగన్ ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికైన ఎక్స్ లో పోస్ట్ చేశారు.

## మున్సిపల్ జనరల్ నిధులు చట్టవిరుద్ధంగా మళ్లించొద్దు

**• జీజీహెచ్‌లో అంతర్గత పనులు వైద్యశాఖ నిధులతోనే చేపట్టాలి**

**• సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు**



**కాకినాడ మన జనప్రగతి జూలై 08:**–కాకినాడ నగర పాలక సంస్థ జనరల్ నిధులను చట్టవిరుద్ధంగా ఇతర ప్రభుత్వ శాఖల పనులకు మళ్లించడం మానుకోవాలని, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో అంతర్గత రహదారుల నిర్మాణం వంటి పనులను వైద్యశాఖ నిధులతోనే చేపట్టాలని సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు డిమాండ్ చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ప్రజలు చెల్లించే ఆస్తి పన్నుతో సమకూరే మున్సిపల్ జనరల్ నిధులను చట్టంలోని నిబంధనల ప్రకారం రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్యం వంటి పౌర సేవలకే వినియోగించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం నగరంలోని పలు రోడ్లు, డ్రైనేజీలు శిథిలావస్థలో ఉండగా వాటిని పక్కనపెట్టి ఆసుపత్రి లోపల రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడం సమంజసం కాదన్నారు. ఇప్పటికే 14 ప్రభుత్వ శాఖల పనులకు సుమారు రూ.31.67 కోట్ల జనరల్ నిధులు మళ్లించారని, అందులో వైద్యశాఖ పనులకే రూ.2.72 కోట్లు ఖర్చు చేశారని తెలిపారు. దీనిపై కాగ్ అభ్యంతరం వ్యక్తం చేసి, మళ్లించిన నిధులను విడతల వారీగా తిరిగి చెల్లించాలని సూచించినా అమలు కాలేదని ఆరోపించారు. ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయిస్తున్న నేపథ్యంలో ఆసుపత్రి అభివృద్ధి పనులు ఆ శాఖ నిధులతోనే చేపట్టాలని, మున్సిపల్ నిధులను వినియోగించడం చట్టవిరుద్ధమని అన్నారు. నగరంలో అత్యవసర పౌర సౌకర్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని, ఆసుపత్రి అవసరాలకు ఎంపీ, రాజ్యసభ సభ్యుల నిధులను వినియోగించే చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ప్రభుత్వ శాఖల నుంచి రావాల్సిన సుమారు రూ.42.80 కోట్ల ఆస్తిపన్ను బకాయిలు, వాటిపై పెరిగిన వడ్డీ, జరిమానాలను వసూలు చేయకుండా జనరల్ నిధులను ఇతర పనులకు మళ్లించడం నగర అభివృద్ధికి ఆటంకంగా మారుతోందని పేర్కొన్నారు. మున్సిపల్ నిధుల మళ్లింపులపై కాగ్ నివేదికలో సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు సూచించిన విషయాన్ని కూడా రమణరాజు గుర్తు చేశారు.

## అర్హులైన ఒక్క ఓటు కూడా రద్దు కాకూడదు

**- ఓటర్ల సవరణ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి: తహసిల్దార్ నజీర్ అహ్మద్**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి జులై 08:** ఓటర్ల ప్రత్యేక సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా మండల,నియోజకవర్గ స్థాయిల్లో ఓటర్ల సవరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని ఎన్నికల ప్రత్యేక అధికారి,పులివెందుల తహసిల్దార్ నజీర్ అహ్మద్ తెలిపారు. జూలై 8 వ తేదీ నాటికి అందిన వివరాల ప్రకారం పులివెందుల మండలంలో 63.12 శాతం, నియోజకవర్గ స్థాయిలో 67.10 శాతం ఓటర్ల సవరణ ప్రక్రియ పూర్తయిందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నజీర్ అహ్మద్ తన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని,ప్రతి బూత్ లెవెల్ అధికారి (బి.ఎల్.ఓ ) ఓటర్ల సవరణ ప్రక్రియను ఎలాంటి తప్పులు లేకుండా అత్యంత ఖచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. చనిపోయిన వారి వివరాలను,ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్ల వివరాలను ఖచ్చితంగా ధృవీకరించి,సంబంధిత యాప్‌లో తక్షణమే అప్‌లోడ్ చేయాలని,నియోజకవర్గంలో అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా రద్దు కాకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత ప్రతి బిఎల్ఓపై ఉందని ఓటర్ల జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా ఈ సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆయన అధికారులను కోరారు.

# ర్యాగింగ్ కు పాల్పడి యువత బంగారు భవిష్యత్ పాడుచేసుకోవద్దు

**రిమ్స్ మెడికల్ కాలేజ్‌లో యాంటి-ర్యాగింగ్ అవగాహనా కార్యక్రమంలో రిమ్స్ సి.ఐ రాజగోపాల్**



**కడప రూరల్ మన జనప్రగతి జూలై 08:-** ర్యాగింగ్ కు పాల్పడి యువత బంగారం లాంటి భవిష్యత్తు ను పాడుచేసుకోవద్దని రిమ్స్ సి.ఐ రాజగోపాల్ హితవు పలికారు. జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు బుధవారం రిమ్స్ మెడికల్ కాలేజ్ లో ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలపై రిమ్స్ పి.ఎస్ సి.ఐ రాజగోపాల్ ఆధ్వర్యంలో రిమ్స్ కళాశాల బయో కెమిస్ట్రీ ఆడిటోరియం లో వైద్య విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిమ్స్ పీ.ఎస్ సి.ఐ రాజగోపాల్ మాట్లాడుతూ..ర్యాగింగ్ జరుగకుండా సీనియర్ , జూనియర్ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టాల్సిన చర్యలపై మరియు 'శక్తి' యాప్ గురించి అవగాహన చేశారు. ఆపదలో ఉన్నప్పుడు 'శక్తి' యాప్ ద్వారా పోలీసుల సేవలు వినియోగించుకోవాలని రిమ్స్ పోలీస్ స్టేషన్ సి.ఐ రాజగోపాల్ మహిళా వైద్య విద్యార్థినులకు సూచించారు.ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ర్యాగింగ్ ను ప్రోత్సహించినా, ర్యాగింగ్ పేరుతో ఎవరినైనా అవమానించినా చట్ట ప్రకారం శిక్షార్హులని రిమ్స్ పోలీస్ స్టేషన్ సి.ఐ రాజగోపాల్ పేర్కొన్నారు. ఏ చర్య ద్వారానైనా ఒక విద్యార్థికి అవమానం లేదా భయం కలగడం, అవహేళనలకు గురైనందువల్ల గౌరవభంగం వంటి మానసిక, దైహిక గాయాలు కలగజేయటం, ర్యాగింగ్ నేరంగా పరిగణించబడుతుందన్నారు. ర్యాగింగ్ చేయాలనే ఉద్దేశ్యంతో కానీ లేదా ర్యాగింగ్ జరుగుతుందని తెలిసి ర్యాగింగ్ చేయటానికి సహకరించినపుడు... ర్యాగింగ్ నేరం చేయటానికి ఇతరులను రెచ్చగొట్టడం వంటి చర్యలన్నీ శిక్షించబడతాయని రిమ్స్ సి.ఐ రాజగోపాల్ తెలిపారు. ఒక విద్యార్థికి ర్యాగింగ్ ద్వారా అవమానం చేసి అతన్ని బాధించడం జరిగితే 6 నెలల వరకు జైలు శిక్ష 1000 రూపాయల వరకు జరిమానా విధించబడుతుందన్నారు.ర్యాగింగ్ నేరంలో భాగంగా నేర పూర్వక బలవంతం లేదా దాడి చేయడం వల్ల నిందితుడు బాధిత విద్యార్థిపై దాడిచేయడం జరిగితే ఏడాది వరకు జైలు శిక్ష 2000 రూపాయల వరకు జరిమానా ఉంటుందని రిమ్స్ సి.ఐ రాజగోపాల్ తెలిపారు. ర్యాగింగ్ నేరంలో బాధిత విద్యార్థిని అక్రమ నిర్బంధానికి గురిచేసి అతన్ని గాయపరచినట్లయితే నేరస్తునికి 2 ఏళ్ళ వరకు జైలు శిక్ష 5000 రుపాయల వరకు జరిమానా విధించబడుతుందని రిమ్స్ సి.ఐ రాజగోపాల్ తెలిపారు. ర్యాగింగ్ సందర్భంలో మరణించటం జరిగినా లేదా ఆ విద్యార్థి ఆత్మహత్యకులోనైనా నేరస్తునికి జీవిత ఖైదు లేదా 10 సంవత్సరాల వరకు జైలుశిక్ష మరియు 50,000 రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని రిమ్స్ సి.ఐ రాజగోపాల్ తెలిపారు.ర్యాగింగ్ నిరోధానికి విద్యాసంస్థల యాజమాన్యం చేయాల్సినవి.ర్యాగింగ్ నిషేధం అంటూ విద్యా సంస్థల ఆవరణలో ప్రకటన బోర్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు.కళాశాలలో చేరబోయే విద్యార్థులకు ర్యాగింగ్ నిషేదించబడిందని... ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు తరచూ కొత్తగా చేరిన విద్యార్థులతో సంప్రదిస్తూ వారిలో ర్యాగింగ్ మహమ్మారిని వ్యతిరేకించే విధంగా ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంపొందించాలని రిమ్స్ పీ.ఎస్ సి.ఐ రాజగోపాల్ సూచించారు. ర్యాగింగ్ బారిన పడినపుడు అవసరమైన సహాయం కోసం ఎవరిని సంప్రదించాలో కూడా పోస్టర్ లో సంబంధిత పోలీస్ అధికారుల ఫోన్ నెంబర్ లను, హెల్ప్ లైన్ నెంబర్లు ఉండేలా చూడాలని తెలిపారు.కార్యక్రమం లో రిమ్స్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. జమున, రిమ్స్ పి.ఎస్ ఎస్.ఐ చంద్రమోహన్, మెడికల్ కాలేజ్ అధ్యాపకులు, సిబ్బంది, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ ప్రమాణ స్వీకారానికి అతికారి కృష్ణకు ఆహ్వానం

- జనసేన పార్లమెంట్ సమన్వయకర్తకు ఘన సత్కారం..
- మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామని శ్రీకాంత్ వెల్లడి



**సిద్ధవటం మన జనప్రగతి జూలై 08:-**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రమాణ స్వీకార మహోత్సవానికి జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణను ఆహ్వానిస్తూ ఘనంగా సత్కరించి గజమాల వేశారు. మండలంలోని మాధవరం-1 రామకృష్ణాపురం గ్రామంలోని తన నివాసంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్ మాట్లాడారు. గురువారం తన సతీమణి శ్రీలేఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా అతికారి కృష్ణను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామని, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. తమకు ఈ పదవి దక్కడంలో అతికారి కృష్ణ కీలక పాత్ర పోషించారని, ఆయన సహకారాన్ని ఎప్పటికీ మరువబోమని పేర్కొన్నారు. రాజకీయంగా ఆయన వెంటే కొనసాగుతామని, కూటమి ప్రభుత్వంలో బీసీలకు తగిన గుర్తింపు లభిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంక్షేమ సంఘం యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, పేరూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీలేరులో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

- పోరాటాలకు మంద కృష్ణ మాదిగను ఆదర్శంగా తీసుకోవాలి: పురం రామమూర్తి ఏఎంసీ చైర్మన్



**పీలేరు మన జనప్రగతి జూలై 08:-** ఎం.ఆర్.పి.ఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 62వ జన్మదినాన్ని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ ఆధ్వర్యంలో పీలేరు పట్టణం కోటపల్లి క్రాస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పీలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి టిడిపి బీసీ సీనియర్ నాయకులు పోలిశెట్టి సురేంద్ర ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ కేవలం మాదిగ సామాజిక వర్గానికి నాయకుడు కాదని ఈ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని త్యాగం చేసి పోరాడిన నాయకుడని ఈ రాష్ట్రంలో సమస్యలపై పోరాడేందుకు పాదయాత్రలో మొదలుపెట్టింది,ఉద్యమాలకు పునాదివేసింది మంద కృష్ణ మాదిగ తోనే ఆయన స్ఫూర్తితో అన్ని వర్గాలలో కుల నాయకులు తమ తమ వర్గాలకు నాయకత్వం పేరుతో చలామణి అవుతూ అన్ని సామాజిక వర్గాల నాయకులు పోరాటాలు చేస్తున్నారన్నారు ఏదైనా ఒక సమస్యపై పోరాటం చేయాలంటే మందకృష్ణ మాదిగను స్ఫూర్తిగా తీసుకొని పోరాడితే విజయం సాధించక తప్పదు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ యువ నాయకులు ఆర్ఎస్ మహేష్, వెంకీ, జాసిన్, దినేష్, ఎం ఈ ఎఫ్ నాయకులు దుద్దు రామకృష్ణ,ఎంఆర్పిఎస్ పీలేరు మండల అధ్యక్షులు గండికోట రెడ్డి కుమార్, కలకడ మండల అధ్యక్షుడు వంగిమల్ల హరినాథ, కె.వి పల్లి మండల అధ్యక్షులు సందిపోగుల రాము, ఎంఎస్పి పీలేరు మండల అధ్యక్షులు ఇంగ్లే బాలసుబ్రమణ్యం, సీనియర్ నాయకులు రాచపల్లి వెంకటరమణ, మురళి, ఎమ్మార్పీఎస్ యువ నాయకులు యశస్విని, నరసింహ, పవన్, రాము, జానీ, హర్షహరీష్, హర్ష, హర్షిత్ పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో ప్రత్యేక ఓటరు జాబితా సవరణపై అవగాహన

- జూన్ 14లోపు ఎన్యుమరేషన్ ఫారాలు బీఎల్ఓ/బీఎల్ఏలకు అందజేయాలి
- ఇఆర్వో టీఎన్ శోభన్ బాబు,తహసీల్దార్ అమర్‌నాథ్




**రైల్వే కోడూరు మన జన ప్రగతి జులై 08:-**ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) స్పెషల్ ఇన్టెసివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారం అందుకున్న ప్రతి ఓటరు జూన్ 14వ తేదీలోపు తప్పనిసరిగా ఫారాన్ని పూర్తిగా నింపి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బి ఎల్ ఓ) లేదా బూత్ లెవల్ ఏజెంట్ (బిఎల్ఎ)కు అందజేయాలని రైల్వే కోడూరు నియోజకవర్గ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి (ఇఆర్వో) టి ఎన్ శోభన్ బాబు, తహసీల్దార్ అమర్‌నాథ్ తెలిపారు.ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఎన్యుమరేషన్ ఫారాన్ని సకాలంలో సమర్పించి ఓటు హక్కును కొనసాగించుకోవాలని ఆయన సూచించారు. 2002 సంవత్సరం తరువాత ఓటరుగా నమోదు అయిన వారు తప్పనిసరిగా తమ పౌరసత్వానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను జతచేయాల్సి ఉంటుందని, 2002కు ముందు ఓటరుగా నమోదైన వారికి సాధారణంగా అదనపు పత్రాలు అవసరం ఉండవని, అయితే అవసరమైతే అధికారులు కోరిన పత్రాలను సమర్పించాలని తెలిపారు.ఇప్పటికే ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు మళ్లీ కొత్తగా ఓటు నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని, తమ వివరాలను ధ్రువీకరించి ఎన్యుమరేషన్ ఫారాన్ని సమర్పించడం మాత్రమే చేయాలని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ ద్వారా స్వయంగా కూడా ఫారాలను నింపే అవకాశం ఉందని, అయినప్పటికీ బీఎల్ఓల ద్వారా ఫారం సమర్పించడం సులభతరమని పేర్కొన్నారు.ఎన్యుమరేషన్ ఫారం అందని ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గ్రామ/వార్డు సచివాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌లు లేదా రైల్వే కోడూరు తహసీల్దార్ కార్యాలయంలోని హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించి ఫారాన్ని తిరిగి పొందవచ్చని తెలిపారు.అదేవిధంగా, తమ కుటుంబ సభ్యులు, బంధువులు లేదా పూర్వీకులకు ఓటు ఉన్నట్లయితే వారి ఓటరు గుర్తింపు కార్డు వివరాల ఆధారంగా ఓటర్ ఐడీని గుర్తించుకునే అవకాశం ఉందన్నారు. ఓటర్లందరూ ఈ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి సహకరించి, నిర్ణీత గడువులోపు ఫారాలు సమర్పించి తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఎన్నికల అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఆధారాలు కాల్చినా.. నిజాన్ని కాల్చలేకపోయారు

**మృతదేహానికి నిప్పంటించి తప్పించుకోవాలన్న యత్నం**

**టెక్నికల్ ఎవిడెన్స్‌తో ఇద్దరు నిందితుల అరెస్ట్..**

**కేసు ఛేదించిన పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు వెల్లువ**





**బొమ్మనహాల్ మన జనప్రగతి జూలై 08:-**డి.హిరేహాల్ మండలం పులకుర్తి గ్రామ శివారులో గుర్తు తెలియని వ్యక్తిని హత్య చేసి మృతదేహంపై పెట్రోల్ పోసి తగులబెట్టిన సంచలన కేసును రాయదుర్గం రూరల్ సర్కిల్ పోలీసులు శాస్త్రీయ దర్యాప్తుతో ఛేదించారు.సంఘటనా స్థలంలో లభించిన చిన్న ఆధారాన్ని కీలకంగా మార్చుకుని మృతుడిని గుర్తించి, హత్యకు పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేశారు.**అప్పడాల ప్యాకెట్‌తో మృతుడి గుర్తింపు..**జూన్ 23న పులకుర్తి గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో కాలిన మృతదేహం కనిపించడంతో గ్రామ వీఆర్వో ఫిర్యాదు మేరకు డి.హిరేహాల్ పోలీసులు Cr.No. 65/2026 U/s 103(1), 238 దీఃచాష్ కింద కేసు నమోదు చేశారు.జిల్లా ఎస్పీ జగదీష్ (ఐపీఎస్) ఆదేశాల మేరకు డాగ్ స్క్వాడ్,ఫోరెన్సిక్ బృందం,వేలిముద్రల నిపుణులతో ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలంలో లభించిన సగం కాలిన కన్నడ పత్రిక, అప్పడాల ప్యాకెట్,కాలిన దుస్తుల అవశేషాలు,జంధ్యం తదితర ఆధారాలను ఫోరెన్సిక్ పరీక్షలకు పంపించారు. అప్పడాల ప్యాకెట్ ఆధారంగా తమిళనాడులోని తయారీ సంస్థ,బళ్లారిలోని డిస్ట్రిబ్యూటర్లను సంప్రదించగా అప్పడాలు విక్రయించే మూగ-చెవిటి వ్యక్తి గురురాజు రావు కనిపించడం లేదని గుర్తించారు.కుటుంబ సభ్యుల సమాచారం,ఇతర ఆధారాలతో మృతుడు గురురాజు రావేనని పోలీసులు నిర్ధారించారు. **శాస్త్రీయ దర్యాప్తుతో ఇద్దరు నిందితుల అరెస్ట్..** మృతుడి బ్యాంకు ఖాతా,సెల్‌ఫోన్ కాల్ డేటా,మొబైల్ లొకేషన్, ఏటీఎం లావాదేవీలు,సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషించగా బళ్లారి జిల్లా నంజీవరాయణకోటకు చెందిన బసవరాజు,మించ్చేరి గ్రామానికి చెందిన కొట్రేష్ హత్యకు పాల్పడినట్లు తేలింది. జూలై 8న డి.హిరేహాల్ మండలం ఓబులాపురం క్రాస్ వద్ద ఉదయం 11:00 గంటల సమయంలో ఇద్దరినీ పోలీసులు అరెస్ట్ చేశారు. డబ్బు కోసం ముందుగా కుట్ర పన్ని, పార్టీ పేరుతో గురురాజు రావును నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి మద్యం తాగించి, కళ్లలో కారం పొడి చల్లి తాడుతో గొంతు బిగించి హత్య చేసినట్లు నిందితులు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని పెట్రోల్ పోసి తగులబెట్టి, టీవీఎస్ ఎక్సెల్ వాహనం, సెల్‌ఫోన్, ఏటీఎం కార్డుతో నగదు డ్రా చేసినట్లు వెల్లడించారు.నిందితుల వద్ద నుంచి మృతుడికి చెందిన టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్, ఏటీఎం కార్డు, అప్పడాల సంచులు, కేసుకు సంబంధించిన ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యక్ష సాక్షులు లేకపోయినా, చిన్న ఆధారాన్ని కీలక సాక్ష్యంగా మార్చి కేసును ఛేదించిన డీఎస్పీ రవిబాబు, సీఐ వెంకటరమణ, ఎస్ఐలు గురుప్రసాద్, నబిరసూల్, నాగమధు, ప్రత్యేక బృందాలు, ఫోరెన్సిక్, డాగ్ స్క్వాడ్, టెక్నికల్ టీమ్‌లను జిల్లా ఎస్పీ జగదీష్ (ఐపీఎస్) ప్రత్యేకంగా అభినందించారు.

# హిమకుంట్ల జెడ్పీహెచ్ఎస్‌లో జూనోసిస్ వ్యాధులపై అవగాహన సదస్సు

**- పెంపుడు జంతువులకు సకాలంలో టీకాలు వేయించాలి: డాక్టర్ శివప్రసాద్**




**సింహాద్రిపురం మన జనప్రగతి జులై 08:** హిమకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు జూనోసిస్ (జంతువుల నుండి మనుషులకు సంక్రమించే) వ్యాధులపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 'ఏపీ కార్ల్' సంస్థలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న డాక్టర్ శివప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు పలు అవగాహన విశేషాలను వివరించారు.రేబిస్ అనేది అత్యంత ప్రమాదకరమైన వ్యాధి అని,ఇది ప్రధానంగా కుక్క కాటు ద్వారా మనుషులకు వ్యాపిస్తుందని డాక్టర్ శివప్రసాద్ తెలిపారు.పెంపుడు జంతువులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు (యాంటీ రేబిస్ వ్యాక్సిన్) వేయించడం ద్వారా ఈ వ్యాధిని పూర్తిగా అరికట్టవచ్చని ఆయన వివరించారు.బ్రూసెల్లోసిస్,ఆంత్రాక్స్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు బాక్టీరియా క్రిముల వల్ల పశువుల నుండి మనుషులకు సోకుతాయని,పశువుల పెంపకందారులు మరియు గ్రామీణులు ఈ విషయాలపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మానవ జన్మ ఎంతో అత్యుత్తమమైనదని,ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా చదువుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ అవగాహన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు (హెచ్ఎం)కృష్ణవేణి,పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174